సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 12 ఫిబ్రవరి 2024 : పేజీలు 12


# మంచిని గెలిపించేలా వైసీపీ శ్రేణులు కృషి చేయాలి

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రజలు మంచిని గెలిపించేలా వైసీపీ శ్రేణులు కృషి చేయాలని వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరో 60 రోజులలో ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికలలో మంచి గెలవనుందా, పేదవారికి మేలు చేసిన పార్టీ గెలవనుందా లేదా పేదవారిని మోసం చేసి పొత్తులతో వచ్చే పార్టీలు గెలవనున్నాయా అనేది తెలియ వుందని వివరించారు. ధర్మం, న్యాయం గెలుపు కోసం వైసీపీ శ్రేణులు కృషి చేయాలని తెలిపారు. జగన్ కు మేలు చేయడం తెలిస్తే, చంద్రబాబుకి అబద్దాలతో మోసం చేయడమే తెలుసన్నారు. ప్రొద్దుటూరు టిడిపి టికెట్ ఆశావాహులు కూడా ప్రజలకు మేలు చేసిందేమీ లేదని, సురేష్ నాయుడు మాత్రమే అన్నా క్యాంటీన్ ద్వారా ఆహారం అందించారని, మిగిలిన వారు

మిగతా 2లో

## మాకే టికెట్ అంటూ..తొలిరోజు ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వైసీపీ అసమ్మతి నేతలు



4 వ

## క్రీడలకు ప్రోత్సాహమివ్వాలి



4 వ

## సమస్యల నిలయం మండల కార్యాలయాల సముదాయం



3 వ

# పులివెందులలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యమని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం పులివెందులలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల మొదటి నుంచి కాంగ్రెస్ కంచుకోట అన్నారు. జగన్ పాలనలో పులివెందుల అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని, ప్రజలకు రక్షణ కరువైందని, మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగి ఐదేళ్లైనా దర్యాప్తు పూర్తి కాలేదన్నారు. మద్యం, జూదం, బెట్టింగ్ లు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, బిందుసేద్యం ఆటకెక్కిందన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి నిధులు లేక వెలవెల పోతుందన్నారు. ఈ నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, వెంగళరెడ్డి, నాగరాజు, ఉత్తన్న, అమర్నాథరెడ్డి, నరసింహారెడ్డి, వినయ్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి నిలయం

## చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఇటీవల చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన ప్రమాదం మండల ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది.జిల్లాస్థాయిలో ఈ సంఘటనపై చర్చ జరిగిన మాట వాస్తవం అలాంటి కార్యాలయంలో పనిచేసే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి దాదాపు ఒక సంవత్సరము నుండి ఏసీ అక్కడ పనిచేయకపోవడం అక్కడ కంప్యూటర్ గది అస్తవ్యస్తంగా ఉండడం అనేక లోపాలు ప్రస్ఫుటంగా కనబడుతున్నప్పటికీ జరిగిన సంఘటనపై బాధ్యులు ఎవరో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని చిట్వేలి మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. హుటాహుటిన డిస్టిక్ రిజిస్టార్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలియజేయడం జరిగింది. అంతవరకు బాగానే ఉన్నా రికార్డులు నష్టం జరగని మాట వాస్తవమే అయినప్పటికీ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని ముఖ్యంగా రికార్డులు భద్రపరిచిన గదిలో సంఘటన జరిగి ఉంటే ఎంత పెద్ద సమస్య ఊహించుకోవడానికి కూడా కష్టంగా ఉంటుం ది జరిగిన సంఘటనకుఅక్కడ పనిచేసే ప్రైవేటు వ్యక్తు లా లేకపోతే సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బం దా అనేది స్పష్టంగా తెలియ డం లేదు.ఏసీకి స్టెప్ లైజర్లేదు. ఏసీ వైర్ దగ్గర

మిగతా 2లో

# ఆర్ఆర్ కుటుంబంపై వ్యక్తిగత దూషణలు చేయడం తగదు



**వేంపల్లె మేజర్ న్యూస్:** టిడిపి నేత శ్రీనివాసులు రెడ్డి కుటుంబం వైకాపా నేత అహమ్మద్ బాషాకు తగదని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పూల అల్లాబకష్ లు చెప్పారు. ఆదివారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేత శ్రీనువాసులురెడ్డి కుటుంబం ఎటువంటిదో జిల్లా ప్రజలు అందరికి తెలుసునని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టి కూడ ముస్లిం మైనార్టీలకు అంజాద్ బాష ఎలాంటి సహాయం గాని మైనార్టీల అభివృద్ధి కోసం పని చేయలేదని చెప్పారు. అలాంటి వ్యక్తి టిడిపి నేతలపై ఆరోపణలు చేయడం శోచనీయం అన్నారు. తెలుగు దేశం పరిపాలనలో ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు మంజూరు కావడం జరిగిందని కాని వైకాపా పాలనలో మాత్రం ముస్లిం మైనార్టీలకు ఒక సంక్షేమ పథకం కూడ అమలు చేయలేదని చెప్పారు. అతని ప్రయోజనాల కోసమే పదవిని అడ్డం పెట్టుకున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష సోదరుడు అహమ్మద్ బాషా అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఏక వచనంతో శ్రీనువాసులురెడ్డి, మాధవి లపై మాట్లాడడం భావ్యం కాదని చెప్పారు. పదవులు అనేవి ఈ రోజు ఉంటాయని పదవులు పోయిన తర్వాత

మిగతా 2లో

# గ్రాస్లాండ్ కథ కంచికేనా?

### -ప్రైవేటు వాహనాలకు పార్కింగ్గా మారిన స్థలం
### -పట్టించుకోని పాలకులు, మున్సిపల్ అధికారులు
### -ప్రైవేటు వాహనాలకు అడ్డాగా మారిన గ్రాస్ ల్యాండ్ స్థలం

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మధ్యలోని గ్రాస్ ల్యాండు అభివృద్ధికి నోచుకోకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో జాతీయ రహదా రికి పక్కన సుమారు అర్థ కిలోమీటరు పొడవునా గత 40 ఏళ్లుగా పలు వురు దుకాణాలు నిర్వహించేవారు. వారి నుంచి ఆ కాలనీకి చెందిన పలువురు అద్దె వసూలు చేసుకునేవారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించాలన్న లక్ష్యంతో 2018లో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం గ్రాస్యండ్లో ఉన్న అక్రమ నిర్మాణాలను, దుకాణా లను పూర్తి స్థాయిలో తొలగించి చుట్టూ కంచె ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారం కొంత ఉద్రిక్త పరిస్థితులకు కూడా దారి తీసింది. అయితే, ఆక్రమణలు తొలగించి ఏడేళ్లు పూర్తవుతున్నా అ స్థలం అభివృద్ధికి నోచుకోలేదు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లు పూర్తి కావస్తున్నా, ఆ పార్టీ పెద్దలు గ్రాస్ ల్యాండ్ అభివృద్ధిని గాలికి వదిలేసి, పట్టణ ప్రజలకు అం దుబాటులో లేని ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు. అం దరికీ అందుబాటులో ఉన్న గ్రాస్ ల్యాండ్ స్థలాన్ని అభివృద్ధి చేసి పార్కు ఏర్పాటు చేస్తే పట్టణ ప్రజలకు ఆహ్లాదరకమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని స్థానికులు చెబుతున్నా అధికార పార్టీ నేతలు పట్టించుకోవడం లేదు. ప్రైవేటు వాహనాలకు అడ్డాగా మారిన గ్రాస్ ల్యాండ్ స్థలాన్ని గాలికి వదిలేసి, డైట్



మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
12 ఫిబ్రవరి 2024

## పీసీసీ అధ్యక్షురాలుని కలిసిన పీసీసీ కార్యవర్గ సభ్యులు



**రాజంపేట ప్రతి నిధి మేజర్ న్యూస్ :** ఆదివారం చిత్తూరు జిల్లా నగిరి లో పీసీసీ అధ్యక్షురాలు శ్, వైఎస్. షర్మిల రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన పీసీసీ కార్యవర్గ సభ్యులు, అత్తింజేరి శ్రీనాథ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలనీ అన్నారు

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ఆదివారం రైల్వే కోడూరు పట్టణంలో స్థానిక శాఖా గ్రంధాలయం లో చదవడం మాకిష్టం అనే కార్యక్రమంలో పాల్గొన్న 6 వ తరగతి నుండి పదవ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వారం వారం ఆదివారం రోజున, గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి విజ్ఞాన శిబిరం అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి కథలు, కథనాలు సృజనాత్మక నృత్యాలుతో కూడిన మంచి అవగాహనను కలిగించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలియజేశారు. రైల్వే కోడూరు మండలంలో అన్ని స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థులకు ప్రతి ఆదివారం ప్రతి ఒక స్కూలు విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ప్రవేశం కల్పిస్తామని అందువల్ల ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు తెలియజేశారు.

## చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి : మౌనిక రెడ్డి, హరిత రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక దొరసానిపల్లి రోడ్డు 38 వ వార్డు గుడి వద్ద నుండి ఆదివారం సాయంత్రం షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చాక సంక్షేమం మీద ఖర్చు చేసిన డబ్బులు సమానంగా అభివృద్ధి మీద ఖర్చు చేసుంటే రాష్ట్ర అభివృద్ధి చెందేదని రాష్ట్రంలో ప్రజలందరి జీవితాల్లో అభివృద్ధి వెలుగులు రావాలంటే బాబు పాలనా రాష్ట్రంలో రావాలని టిడిపి ఇంచార్జి జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి, సోదరి హరిత రెడ్డి ఇంటింటి ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 38వార్డ్ ఇంచార్జి సునీల్ కుమార్,ఇట్టే చౌడమ్మా, ఇట్టే సుజాత,గంజికుంట ఆంజనేయులు,35 వార్డ్ సుబ్బరాయుడు,40 వార్డ్ పల్లా లక్ష్మీదేవి,39 పాణ్యం సుబ్బరాయుడు, 34వార్డ్ ఇంచార్జి రాఘవ,41 వార్డ్ శూలం శివప్రసాద్, నరసింహ,పట్నం మాబాషా గగ్గుటూరి గౌస్ మొద్దీన్ గోపవరం ద్వారకానగర్ సుధాకర్ యాదవ్, మార్తల ప్రతాప్ రెడ్డి మరియు ఉక్కు సైనికులు ,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేలి మండల బిజెపి అధ్యక్షుడిగా బాపూజీ



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంబిజెపి మండల అధ్యక్షునిగా, జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, నాగవరం వడ్డేపల్లి కు చెందిన "పుల్లంగంటి బాపూజీని" ఆదివారం ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన బాపూజీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మండల అధ్యక్షుడు గా ఎంపిక చేసినందుకు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని,అలాగే నన్ను ఎంపిక చేసేందుకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యంగా రాజంపేట పార్లమెంటు బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ గారికి తొంబార పూ సుబ్బరాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## దువ్వూరులో అమ్మవారికి ఘనంగా పూజలు



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు వాసవి మాతాకు ఘనంగా పూజలు నిర్వహించారు. స్వస్తి శ్రీ శుభకృత నామ సం౹౹ మాఘ శుద్ధ2లు విదియలు ఆదివారమువాసవీ ఆత్మర్పణ శుభ సందర్భము అమ్మవారు శాల యందు ఆర్యవైశ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు.

## వ్యక్తిగత దూషణలు చేయడం తగదు

**(మొదటి పేజీ తరువాయి)** పరిస్థితులు ఏవిధంగా ఉంటావో అహమ్మద్ బాషా గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. అంజాద్ బాషకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తే కడపకు ఏమీ చేశారో చెప్పాలని వారు ప్రశ్నించారు. చంద్రబాబు హయంలో కడప జిల్లాలో హజ్ హౌస్ నిర్మాణం చేసేందుకు 25 కోట్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. వైకాపా ప్రభుత్వం పాలనలో హజ్ హౌస్ కు 2 కోట్లు కూడ మంజూరు చేయించలేదని చెప్పారు. జగన్ పాలనలోని 5 ఏళ్లలో ముస్లిం సోదరుల కోసం ఒక పథకాన్ని కూడ అమలు చేయలేదని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని హైదరాబాద్ లో టిడిపి 1997-98లో 30 కోట్లతో ముస్లిం మైనార్టీల కోసం నాంపల్లి సెంటర్ లో అప్పట్లోనే హజ్ హౌస్ ను నిర్మించడం జరిగిందని చెప్పారు. దాదాపు 700 షాదీఖానాలు నిర్మించిన ఘనత టిడిపికే చెందుతుందని చెప్పారు. దల్హాన్ పథకం పెట్టి నిరుపేద ముస్లిం ప్రజలకు ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని చెప్పారు. వైకాపా ప్రభుత్వం దల్హాన్ పథకానికి ఎన్నో నిబంధనలు పెట్టడం జరిగిందని చెప్పారు. వైకాపా ప్రభుత్వం పాలనలో ముస్లిం ప్రజలు బాగుపడిన దాఖలాలు లేవన్నారు. చేతి వృత్తులు చేసుకొనే నిరుపేద ప్రజలకు 50 వేలు నుండి లక్ష రూపాయల వరకు వ్యక్తి గత రుణాలను కూడ ఇవ్వడం జరిగిందని చెప్పారు. వైకాపా పాలనలో ఒక్కరికి కూడ వ్యక్తి గత రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఎన్టీఆర్ హయంలోనే అధికారికంగా ఉర్దూ ను రెండవ భాషగా అమలు చేసినట్లు చెప్పారు. మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలు ప్రవేశపెట్టిన ఘనత టిడిపికే దక్కుతుందని చెప్పారు. చంద్రబాబు పాలనలో మౌజన్, ఇమాంలకు గౌరవ వేతనం కల్పించడం జరిగిందని చెప్పారు. సంక్షేమ పథకాలతో పాటు మసీదు మరమ్మతులకు, స్మశాన ప్రహరీ గోడలకు కోట్లాది రూపాయలు నిధులు కూడ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. శ్రీనువాసులురెడ్డి, మాధవిలపై చేసిన వ్యక్తి గత దూషణలను మన్నించమని కోరుకొంటే మీకు విలువలు ఉంటాయని చెప్పారు. మీకు కడప ముస్లిం మైనార్టీ ప్రజలే ఎన్నికల్లో బుద్ధి చెప్పి ఇంటికి పంపుతారని చెప్పారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు బిజెపితో కలిసి ఉండేదని అయితే ఎక్కడైనా ముస్లిం మైనార్టీ సోదరులకు వ్యతిరేకంగా ఏ కార్యక్రమం చేపట్టలేదని చెప్పారు. ముస్లిం ప్రజలందరూ టిడిపి వైపే ఉన్నారని తెలిపారు. బిజెపితో కలిసిన కూడ టిడిపి పార్టీ ముస్లిం మైనార్టీల హక్కులకు భంగం కలగకుండా కాపాడు కొంటుందని చెప్పారు. వైకాపా పాలనలోనే ఎక్కువగా ముస్లిం సోదరులపై దాడులు జరగడంతో పాటు ముస్లింలకు చెందిన భూములు కూడ కబ్జా చేసిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు ఇలియాస్, పీరా సాహెబ్, మహబూబ్ షరీఫ్ అల్లాబకష్, డాక్టర్ కరీముల్లా, వెల్డింగ్ బాష,అబ్దుల్, మహమ్మద్ ఇనాయతుల్లా పాల్గొన్నారు.

## గ్రాస్ల్యాండ్ కథ కంచికేనా?

**(మొదటి పేజీ తరువాయి)** హాస్టల్ ఆక్రమించి అభివృద్ధి చే యడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం ఫీట్లు వేస్తున్నారా.. లేక ఎస్ఎన్. కాలనీలోని తమ అనుచర వర్గానికి ఆ స్థలాన్ని అప్పగించేం దుకు ప్రయత్నిస్తు న్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుం టున్న తమ కడుపులు కొట్టి ఏడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు అక్కడ ఎటువంటి పనులు చేపట్టకపోవ డంపై దుకాణదారులు, వ్యాపారులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు గ్రాస్ ల్యాండ్ స్థలం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కేంద్రం ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును పలువురు మీడియా మిత్రులు వివరణ కోరగా తాను ఈ మధ్యనే బాధ్యతలు స్వీకరించానని.. గ్రాస్ల్యాండు ఏడేళ్లుగా ఎందుకు అభివృద్ధి చేయలేదో తమ సిబ్బందిని అడిగి తెలుసుకుంటానని, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## మౌలిక సదుపాయాల పనులతీరును పర్యవేక్షణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** 13వ వార్డులో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులు జరుగుతున్న తీరును ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి పర్యవేక్షించారు. ఇటీవల వార్డులో వైస్ చైర్మన్ బంగారు రెడ్డి పర్యటించిన నేపథ్యంలో వార్డు ప్రజలు రోడ్లు, కాలువల మరమ్మత్తులు, లైట్ పోలింగ్లు అతి త్వరలోనే పూర్తి చేస్తామన్న మాట ప్రకారం వార్డులో జరుగుతున్న పనులను ఆయన 13 వ వార్డులో పర్యటించి ఏఈ కృష్ణ కాంత్ తో కలిసి కరెంటు స్తంభాల విషయమై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కౌన్సిలర్ ఘర్షపాటి లక్ష్మీదేవి, కసిరెడ్డి సోదరులు మహేష్ రెడ్డి, వినోద్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, హేమ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## గోవులకు షెడ్డు వితరణ

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండలోవెలసిన శ్రీ మల్లికార్జున స్వామికి చెందిన గోవులకు నిలువ నీడలేక ఇబ్బందిపడేవి. ఈ సమస్యపై ములకలచెరువు మండలం దేవలచెరువుకు చెందిన చిన్నపరెడ్డి, లక్ష్మీ దేవమ్మ కుమారుడు మల్లికార్జున రెడ్డి (ఎన్నారై) సుజాత దంపతులు సుమారు నాలుగు లక్షల ఖర్చుతో గోవులకు షెడ్డు నిర్మించి వితరణ చేశారు. ఆదివారం షెడ్డును ఆలయ కమిటీ చైర్మన్ కె.ఆర్ మల్ రెడ్డి ప్రారంభించి గోవుల ఆశ్రయం కోసం షెడ్డు నిర్మించిన దాతల ఔదార్యాన్ని ప్రశంసిస్తూ ఆ మహా శివుని ఆశీస్సులు పొందడం పూర్వజన్మ సుకృతంగా చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు పూజలు నిర్వహించి దాతలను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాల అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



## మంచిని గెలిపించేలా వైసీపీ శ్రేణులు కృషి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)** చేసిందేమీ లేదని విమర్శించారు. టిడిపి వారు కరోనా సమయంలో లేరని, అభివృద్ధి పై పోరాడలేదని అన్నారు. ప్రొద్దుటూరు లో తన హయాంలో వైఎస్ఆర్ కాలేజీ అభివృద్ధి, పెన్నా బ్రిడ్జి, కాల్వల ఆధునీకరణ, పైప్ లైన్ ఆధునీకరణ, మార్కెట్, బస్టాండ్ ఆధునీకరణ, ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్నాయని వివరించారు. ప్రొద్దుటూరు వైసీపీ అభ్యర్థిగా తాను 15వ తేదీ నుంచి రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి ప్రచారం ప్రారంభిస్తున్నామని, 16 నుండి తాను, తన భార్య, అన్న, కుమారుడు నలువైపులా ప్రచారం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతికి నిలయం

**(మొదటి పేజీ తరువాయి)** నుంచి మొత్తం కంప్యూటర్ నెట్వర్క్ కేబుల్ సర్వర్లువరకు వైర్లు పూర్తిగా కాలిపోయాయి, అక్కడ మినిమం టెంపరేచర్ ఉండే విధంగా పనిచేసే సిబ్బంది చూసుకోవాలి, అంత డేటాను ట్రాన్స్ఫర్ చేసే సర్వరు మరియు నెట్వర్క్ స్విచ్ ను కచ్చితంగా కూలింగ్ చేయాలి ఇలాంటి జాగ్రత్తలు ఏవి కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో పాటించలేదు చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ మొదలుకొని అక్కడ పనిచేసే రిజిస్ట్రేషన్స్ ఆఫీస్ సిబ్బందికి కంప్యూటర్ పరిజ్ఞానం తక్కువగా ఉందని వీరందరూ కూడా ఓ ప్రైవేటు వ్యక్తి పైన ఆధారపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. పైసలు ముట్టచెప్పిన వారికి క్షణాల్లో అక్కడ పనులు జరుగుతాయని సామాన్య రైతులకు రెండు నుండి మూడు రోజుల వరకు తిరగాల్సిన అవసరం ఉంటుందని ముఖ్యంగా ఖద్దర్ బాబుల పనులు క్షణాల్లో జరిగేవిధంగా సబ్రిజిస్టర్ ఆదేశాలు ఇస్తారని విమర్శలు ప్రజలు చేస్తున్నారు. .ఇక్కడ మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలన్నా వేళలో ముట్ట చెప్పాల్సిందే మ్యారేజ్ సర్టిఫికెట్ విషయంలో ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన నిబంధనలు సబ్ రిజిస్టర్ ఇక్కడ తెలియజేస్తూ ఉంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం అంటే అక్కడ చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సంబంధించిన అన్ని రకాల భూములకు సంబంధించిన వ్యవహారాలన్నీ కూడా అక్కడ భద్రంగా ఉంటాయని ఒకటికి రెండు చూర్లు చూసుకొని రిజిస్ట్రేషన్ చేయాల్సిన అధికారులు కొంతమందిని ఇచ్చినవి తడువుగా వెంటనే చేయాలని ఆదేశాలు ఇస్తున్నారని వారు మరో రకంగా సబ్ రిజిస్టర్పై ఒత్తిడితెస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. సబ్ రిజిస్టార్ను వివరణ కోరగా అలాంటిది సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరగడంలేదని ఎవరైనా ఎక్కువ డబ్బులు అడిగినా తన దృష్టికి తేవాలని ప్రత్యక్షంగా తనను వచ్చి కలిస్తే తను అన్నిరకాలుగా పనులు చేయడం జరుగుతుందని మధ్యలో దళారులను నమ్మి మోసపోవద్దని ఎవరైనా అవినీతికి పాల్పడినట్లు ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నట్లు తనకు రిపోర్ట్ ఇస్తే వెంటనే పైఅధికారులకు పంపించి వారిపై యాక్షన్ తీసుకుంటానని ఆయన తెలియజేశారు




## మంచి సమాజ నిర్మాణంలో పాఠశాల పాత్ర చాలా ముఖ్యం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఆదివారం పాఠశాల 10వ వార్షికోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల స్థాపించి దిగ్విజయంగా పది సంవత్సరాలు పూర్తి అవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పది వసంతాలు మాతో నడుస్తూ, మమ్ములను నడిపిస్తున్న, మరియు మాకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాఠశాల చైర్మన్ రామానుజులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో పాఠశాల యొక్క పాత్ర చాలా ప్రాముఖ్యత సంతరించుకున్నది అని అన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన విలువైన సలహాలను, సూచనలను సూచించారు. సినీ నటుల కామెడీ, విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అప్కస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంఈఓ రత్న స్వామి, పోరుమామిళ్ల ఫైర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణి ,పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ కేశవ రాయుడు, సినీ నటులు చిట్టిబాబు, సునీల్ శెట్టి, గీతా సింగ్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన



**దువ్వూరు, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా దువ్వూరు మండలంలో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బిజెపి మండల అధ్యక్షులు పల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల మీద ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్న సింగన పల్లె, మదిరేపల్లె, పలు గ్రామాలలో పల్లెకు పోదామని గ్రామ సీమలలో ప్రజలతో మమేకమై కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూరైతులు, ప్రజల మధ్య కేంద్ర ప్రభుత్వ పథ కాలపై వివరిస్తూ కర పత్రా లు, కేలండర్ల ద్వారా అవగా హన పెంచు తూ భారతీయ మోడీ దేశ భవిష్యత్తుపై పూర్తి అవగాహనతో ప్రజాపాలన చేస్తున్నా రని గ్రామ సీమల అభివృద్ధి నుండి పట్టణ ప్రాంత డెవలప్మెంట్ గురించి పల్లె పల్లెనా వివరించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆరవేటి హరికృష్ణ, అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుడు శేష వాహనంపై ఊరేగింపు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి లో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కలియుగ దైవం శ్రీనివాసుడు మాడవీధుల్లో శేష వాహనంపై ఊరేగాడు. ఉదయం టిటిడి వేద పండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబు లు శ్రీదేవి, భూదేవి, శ్రీవారిని మేల్కొల్పి మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య ఆగమ శాస్త్రం ప్రకారం మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని సతీసమేతంగా శేష వాహనం అశేష జనావాహిని మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు స్వామివారి ఊరేగింపులో పాల్గొని గోవింద నామ స్మరణతో అలరించారు. ఊరేగింపులో భక్తుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా టిటిడి ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దుశాంత్ కుమార్ స్వామివారి కార్యక్రమాల నిర్వహణ, భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై దృష్టి సారించారు.



## సమస్యల నిలయం మండల కార్యాలయాల సముదాయం





**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని దాదాపు ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఒకే చోట చిట్వేలి లో ఉండడం సచివాలయం తలపించే విధంగా ఉంది అని ప్రజల చర్చించుకుంటూ ఉంటారు. ఒక వ్యక్తి తన వచ్చి అన్ని పనులను ఆఫీసులన్నీ ఒకేదగ్గర ఉండటంవల్ల సులభంగా పనులు చేయించుకోవడం కూడా ఒక మంచి అవకాశం కానీ ఇక్కడ దురదృష్టం ఏంటంటే సౌకర్యాలు లేమితో ఈ ప్రాంతం ఎన్నో రోజుల నుంచి ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. మండల ప్రజలు వందల మంది ఇక్కడికి రావడం జరుగుతుంది కనీసం ఎవ్వరికి కూడా అక్కడ త్రాగడానికి నీటి వసతి కూడా లేకపోవడం ఆశ్చర్యకరం ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ రాజేంద్రప్రసాద్ త్రాగునీటి వసతి కోసం కొంచెం ప్రయత్నం చేశాడు కానీ ఆ ప్రయత్నం కూడా ఇప్పుడు విఫలమైనది. ముఖ్యంగా ఇక్కడ ప్రహరీ గోడ సరిగా లేకపోవడం గేటు కార్యాలయాల ముఖద్వారం దగ్గర కూడా లేదు సాయంత్రం 6 గంటల దాటితే ఇక్కడ పూర్తిగా చీకటిమయము కనీసం విధి దీపాలు కూడా లేవు అందుకు ఈ ప్రాంతమంతా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి అన్నది వాస్తవమని ప్రజలు చర్చించుకుంటున్నారు .ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన గ్రంథాలయ ఆవరణములో రాత్రిపూట మందు బాబులు అక్కడ దర్జాగా మందు సేవించి ఆ ప్రక్కనే బాటిల్స్ వేయడం ప్రత్యక్షంగా చూడవచ్చని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోటర్స్ లో పదుల సంఖ్యలో బాటిల్స్ ఉంటాయని ప్రజలు తెలియజేస్తున్నారు తక్షణమే ప్రభుత్వ ఉన్నత అధికారులైన రాజకీయ నాయకులైన స్పందించి ప్రహరీ గోడను నిర్మించి ముఖద్వారం దగ్గర గేటును ఏర్పాటు చేసినట్లయితే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు ఈ ప్రాంతంలో జరగవని సమాజ సేవకులు చిట్వేలు యువత తెలియజేస్తున్నారు.

## రాజంపేటలో ఘనంగా మిని వారాహి ప్రారంభం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారిదినేష్ రాజంపేటలో వారాహి ప్రారంభంను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా అతికారి దినేష్మన్నురు యల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు,అభిషేకం చేయించి రాజంపేట జనసేన పార్టీ ఆఫీసు నుంచి పట్టు బట్టలు,పూలు పండ్లను జనసేన వీరమహిళలు,జనసేన నాయకులు, జనసైనికుల సమూహంతో వెల్లి అమ్మవారికి అందజేశారు.అమ్మవారికి పూజలు నిర్వహించిన తరువాత మినివారహికి పూజలుచేసి ప్రారంభించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవం తరువాత మిని వారాహిపై ఎక్కి భారీ జనశ్రేణుల మధ్య అతికారి దినేష్ ఊరేగింపుగా యల్లమ్మ దేవలయం నుంచి రాజంపేట జనసేన పార్టీ ఆఫీసు బయలుదేరారు మార్గ మధ్యంలో జనసేన పార్టీ మండలాల నాయకులు భారీ గజమాలను ఏర్పాటు చేసి క్రేన్ద్వార అతికారి దినేష్ని సత్కరించారు అనంతరం జనసేన పార్టీ ఆఫీసు వద్ద సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మాట్లాడుతూ రాజంపేట జనసేన అడ్డ ఇక్కడ జనసేటను తెచ్చుకొని గెలిపించుకొని పవన్ కళ్యాణ్ గిఫ్ట్గా ఇస్తాం అని చెప్పగానే సభ ప్రాగంణం అంత ఒక్కసారిగా చప్పట్లో మారిమోగి పోయింది.జనసేన పార్టీ రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్ మాట్లాడుతూ రాజంపేటలో ప్రతి ఒక్క మండలాన్ని మినీ వారాహి ద్వారా సందర్శిస్తానని అక్కడి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా రాబోవు రోజులు అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన మాట్లాడుతూ రాయలసీమ ఆడబిడ్డలు చైతన్యంతో ముందుకు వచ్చి





భావితరాల భవిష్యత్తును కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమం అనంతరం భారీగా భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు సీనియర్ రాజకీయ నాయకులు అతికారి వెంకటయ్య,జనసేన రాష్ట కార్యదర్శులు ముఖరం చాన్,తాతంశెట్టి నాగేంద్ర,జనసేన పార్టీ రాష్ట అధికార ప్రతినిధి కీర్తన,రాయలసీమ పోగ్రం జోన్-1 కన్వీనర్ జోగినేని మణి సిద్దవటం సర్పంచ్ ఓబులయ్య రాజంపేట నియోజకవర్గ నాయకులు కొట్టే శ్రీహరి,గుగ్గిళ్ళ నాగర్జన,పోలిశెట్టి శ్రీనువాసులు,జిగిలి ఓబులేసు,ఉపేంద్ర,వీరమహిళలు వరలక్ష్మి,కొట్టే మణేమ్మ జనసేన నాయకులు దాదాపు 800 మంది జనసేన వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఎంతో పవిత్రమైనది ఇస్తిమా

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక చింతన లో భాగంగా ముస్లింలు సంప్రదాయంగా చేసుకునే ఇస్తిమా గుంటూరు నగర శివారులోని ఒక అనువైన స్థలం వేదికగా మారింది అన్న విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం నుంచి భారీ ఎత్తులో జరిగిన 'ఇస్తిమా' ప్రార్థనలకు లక్షల్లో ముస్లింలు తలిర వచ్చారని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్ ఆదివారం సమాచారాన్ని తెలిపారు. ప్రార్థనల కోసం ఇక్కడ ఎంపిక చేసిన ప్రాంగణంలో ఏర్పాట్లు బాగా ఉన్నాయన్నారు. అందరికీ అన్ని సదుపాయాలు కల్పించారని తెలిపారు.ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే ఈ ఇస్తిమా ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఎవరి ప్రమేయం లేకుండానే వివిధ ప్రాంతాల నుంచి లక్షాలాది మంది ముస్లింలు తమ సొంత నిధులలోంచి కొంత డబ్బులు ఖర్చు పెట్టి స్వచ్ఛందంగా తరలిరావడంతో మా అందరికి చాలా ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు.ఇస్తిమా అనేది ఎంతో పవ్రితమైనది కనుక రాయచోటి నుంచి భారీ ఎత్తులో పాల్గొన్నవారిలో పట్టణ ప్రముఖ ముస్లిం మైనార్టీ మసీవుల్లా. ఫారుక్, బి.యం.కె.కమీర్, టీచర్ షౌకత్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారని ఆయన తెలియజేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం నుంచి గుంటూరు ఇస్తిమాలో పాల్గొన్న ముస్లింలు.



# పెద్దిరెడ్డి హుందాతనంగా రాజకీయం చేయడం నేర్చుకో

## -బీసీవై రాష్ట్ర సమన్వయ సారథి పి. డేవిడ్..



**కడప మేజర్ న్యూస్ :** పుంగనూరులో మా అధినేత బోడె రామచంద్ర యాదవ్ కు వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయంగా ఎదుర్కోలేక తన పలుకుబడి పోలీసులను అడ్డుపెట్టుకొని రామచంద్ర యాదవ్ మీద చూపుతున్న నీచపు కుట్ర అని బిసివై రాష్ట్ర సమన్వయ సారథి పి డేవిడ్ ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల పక్షాన ఉన్న రామచంద్ర యాదవ్ మీద నీవు చూపిస్తున్న నీచపు కుట్ర నీచపు ఆలోచనతో గోడ గడియారాలు తెచ్చిన బాక్స్ లో అక్రమంగా మద్యం పెట్టి కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు అక్రమ కేసులు పెట్టడం పిరికిపింద చర్యగా మేం భావిస్తున్నామని తెలిపారు. ఇంత భయస్తుడివి ఇంత పిరికి వాడివి నీకెందుకు రాజకీయాలు, నీకెందుకు ఎన్నికలు అని ప్రశ్నించారు. పిరికిపంద పెద్దిరెడ్డికి వైసీపీ కార్యకర్తలపై నమ్మకంలేక పోలీసులతో రాజకీయం చేయిస్తు బీసీవై అధినేత తో పాటు స్థానిక నాయకులపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ధైర్యంగా మా అధినేత రామచంద్ర యాదవ్ ను ఎదుర్కోలేక ఇంతటి నీచానికి దిగజారిన పెద్దిరెడ్డి మరియు ఆయన కార్యకర్తలుగా ఉన్న కొందరు పోలీసు అధికారులు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారన్నారు. త్వరలో మీ అధికార దుర్వినియోగం అక్రమాలపై బీసీవై పార్టీ న్యాయపోరాటానికి సిద్ధమవుతుందని 2024 సార్వత్రిక ఎన్నికలకు పుంగనూరు నుండి బీసీవై పార్టీ శ్రీకారం చుడుతుందని తెలిపారు.

# శ్రీరామ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

## - టీటీడీ, దేవాలయ శాఖ 80 లక్షలు నిధులు మంజూరు



**దువ్వూరు, మేజర్ న్యూస్:** వంండ్లలంలోని గోపులాపురం గ్రామంలో శ్రీ సీతారామస్వామి నూతనఆలయ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డిమాట్లాడుతూ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు వంద సంవత్సరాల క్రితం నాటి ఈ గ్రామంలోని దేవాలయం పాతబడి పోవడంతో వై యస్ ఆర్ సి పి నాయకులు మూలే ప్రతాపరెడ్డి, ములే ఈశ్వర్ రెడ్డి ఆలయం కొరకు స్థలం ఇవ్వడానికి ముందుకు రావడంతో టీటీడీ మరియు దేవాదాయ శాఖ ద్వారా 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించేందుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రరెడ్డి, ప్రొద్దటూరు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు ఎర్రబల్లె మాజీ సర్పంచ్ మిద్దె రసూల్ గౌస్,ములె ప్రతాప్ రెడ్డి, ములె ఈశ్వర రెడ్డి, యనమల రవీంద్ర రెడ్డీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సీఐని కలిసిన రెడ్డి కమ్యూనిటీ నాయకులు

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల అర్బన్ సీఐగా నూతనంగా పదవీబాధ్యతలు స్వీకరించిన శంకర్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పులివెందుల నియోజకవర్గ నాయకులు పులివెందుల పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రెడ్డి కమ్యూనిటీ సొసైటీ నాయకులు సిఐ ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారి, అసాంఘికశక్తుల భరతంపట్టి, పులివెందుల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకై కృషిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అర్బన్ సీఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ, అన్నివర్గాలను కలుపుకుని ప్రజల అండదండలతో పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠినచర్యలు తీసుకుంటామని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామని, సామాన్యప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలియజేస్తూ, తనకు శుభాకాంక్షలు తెలియజేసిన రెడ్డికమ్యూనిటీ సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.లిఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ముతుకూరు ప్రదీప్ కుమార్ రెడ్డి, రామాపురం శ్రీనివాసరెడ్డి, చంద్రఓబులరెడ్డి, సిద్దారెడ్డి, గోపాల్ రెడ్డి, ఆర్టీసీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీవిద్యాధరి విద్యార్థిని ఎమ్. షర్మి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ విద్యా వైజ్ఞానిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10 మరియు 11వ తేదీలల్లో వై.యెస్.ఆర్ జిల్లా బద్వేలు పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి "ఇన్ స్పైర్ అవార్డ్స్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన" లో పులివెందుల శ్రీవిద్యాధరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఎమ్. షర్మి అనే విద్యార్థిని తను ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాకు జిల్లా స్థాయి మొదటి బహుమతి గెలుచుకొని, మార్చ్ నెల మొదటి వారంలో చిత్తూరు నగరంలో జరగబోయే రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యింది. ఈ వైజ్ఞానిక ప్రదర్శన లో వై.యెస్.ఆర్. జిల్లా లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 120కి పైగా వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలు ప్రదర్శించగా 14 వైజ్ఞానిక నమూనాలు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యాయి. కడప ఆర్.జె.డి. రాఘవ రెడ్డి సారధ్యంలో ప్రారంభమైన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఎం. శర్మి తన మొదటి బహుమతి మెమేంటోను కడప జిల్లా సమగ్రశిక్షా ప్రాజెక్ట్ అధికారి ఎ. ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా అందుకున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్



అధికారి మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు. తమ పాఠశాల విద్యార్థిని కి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాస్థాయి మొదటి బహుమతి రావడంపట్ల పాఠశాల కరస్పాండెంట్ పి. నాగరాజు, సి.ఈ.ఓ. డి. భానుప్రకాష్, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ మరియు ఉపాధ్యాయ బృందం తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఆ విద్యార్థినిని అభినందించారు.

# మాకే టికెట్ అంటూ..తొలిరోజు ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వైసీపీ అసమ్మతి నేతలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక నియోజకవర్గ పరిధిలో వైసీపీలో అసమతి సెగలు తారాస్థాయికి చేరుతున్నాయి. మాకు అంటే ... మాకే అంటూ టికెట్ తమకు తామే వెళ్ళడించుకుంటున్నారు. మూడోసారి నియోజకవర్గ వైసిపి టికెట్ తనకే దక్కిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించి, ఈనెల 15వ తేదీన ప్రచారం ప్రారంభిస్తున్న నేపథ్యంలో, ఆయన అసమ్మతి వర్గమైన కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మునిసిపల్ వార్డు కౌన్సిలర్లు ఇర్ఫాన్, వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, పలువురు వైసిపి నాయకులు అభ్యర్థి టికెట్ విషయంలో తిరుగుబావుట ఎగురవేసిన విషయం విధితమే. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీ నందు అసమ్మతి నేతలు వైసిపి ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా వివేకానంద నగర్ కు విచ్చేసిన అసమ్మతి నేతలకు అక్కడి ప్రజలు పూల వర్షం కురిపిస్తూ, బాణాసంచా పేలుస్తూ, గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారికి అందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనిరెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాచమల్లు అవినీతిపరుడు అని, అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకొని తమ పంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకున్నారని, తాను గెలిపించుకున్న 17 మంది వార్డు మెంబర్ లలో దాదాపు 11 మంది వార్డ్ మెంబర్లకు కొనుగోలు చేసి పంచాయతీ అభివృద్ధిని



అడ్డుకున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తాము ఎమ్మెల్యే అభ్యర్థిగా రాచమల్లు అభ్యర్థిత్వాన్ని తిరస్కరిస్తున్నామని, అధిష్టానం ఆలోచన చేసి గెలుపు గుర్రానికి టికెట్ ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే రాచమల్లు ను ఎమ్మెల్యే అభ్యర్థిగా తాము అంగీకరించబోమని, తనకు సీటు కేటాయిస్తే దాదాపు 30 వేల ఓట్ల మెజారిటీతో ప్రొద్దుటూరు వైసీపీ స్థానాన్ని కైవసం చేసుకొని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తానని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, తాము వైసీపీ రెబెల్ అభ్యర్థులము కాదని, ఎంపీ అవినాష్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ, రానున్న ఎన్నికలలో ఆయన గెలుపు కోసం శాయశక్తులా పోరాడతామని, రాష్ట్రంలో తిరిగి వైసీపీ అధికారంలోకి రానున్నదని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# బిజెపి బలోపేతం దిశగా కార్యక్రమాలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు లో బిజెపి బలోపేతం దిశగా కార్యక్రమాలు చేపట్టనున్నామని బిజెపి కడప జనరల్ సెక్రెటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ కడప జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి సంయుక్తంగా ఏర్పాటు చేసిన నియామకాల్లో స్టేట్ మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ముళ్ళ అస్మత్, పొద్దుటూరు నియోజకవర్గ కిసాన్ మోర్చా కన్వీనర్ గా మురళీధర్ రెడ్డిని నియమించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాలను ఆదివారం అందించారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోవు ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని ప్రొద్దుటూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు వారు చేసినటువంటి పార్టీ సేవలను దృష్టిలో పెట్టుకొని ఈ పదవులు ఇచ్చినట్లుగా జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి తెలిపారు. పార్టీలో రాబోవు రోజుల్లో బలోపేతం చేసే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేస్తామని జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి, పొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మరియు మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రోత్సాహమివ్వాలి

## - చల్లా రాజగోపాల్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ సూచించారు. ప్రొద్దుటూరులో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంటును ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని స్కాలర్స్ హైస్కూల్ నందు మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. జీవన జ్యోతి స్కూల్ కు చెందిన గండి ఆంజనేయులు యాదవ్, ఉషోదయ హైస్కూల్ రామచంద్రుడు ఆధ్వర్యంలో జరిగే ఈ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చల్లా రాజగోపాల్ యాదవ్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించి మాట్లాడుతూ 8,9,10 తరగతుల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందకరమన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.





# గ్రామాలలో ముమ్మరంగా పల్లెకి పోదాం కార్యక్రమం

## – బీజేపీ నాయకులు పచ్చిపాల వసంతకుమార్ వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పల్లెకి పోదాం కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్ తెలిపారు.ఇందులో భాగంగా ఆదివారం కోళ్లబైలు,కొత్తపల్లి ,బసిని కొండ, కొండా మర్రిపల్లి,సిటిఎం, పోతబోలు తదితర పంచా యతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ముందుగా ప్రధాని నరేంద్ర మోడీకి గ్రామ సర్పం చులు,ఎంపీటీసీలు మాజీ సైనికులు ఆయనకు ఎంతో సంతోషంగా హృదయపూర్వక నమ స్కారాలు తెలిపారు.ఈ సందర్భంగా వసంత కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో చేరాయని,వాటి గురించి వివరిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మరొకసారి రావాలని,ప్రతి ఒక్కరూ బీజేపీ ఓటు వేయాలని సూచించడం జరిగింద న్నారు.తన అద్భుత పాలనతో భారతదేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత ప్రధాని మోడీదేనని కొనియాడారు.దేశం మరింత అభివృద్ధి పథంలో పయనించాలంటే బీజేపీ తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ -2 ఇంఛార్జ్ ఓసూరి కిరణ్ కుమార్,క్రిష్ణయ్య వర్మ,బాలసుబ్రహ్మణ్యం యాదవ్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు అధిక సంఖ్యలో శాసనసభ సీట్లు కేటాయించాలి

## – రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా విజ్ఞప్తి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీలో త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున 25 శాసనసభ సీట్లు మైనార్టీలకు కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా అధిష్టానానికి విజ్ఞప్తి చేశాడు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జాతీయ ముస్లిం మైనార్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ రఫిక్ అహ్మద్,ఇన్ చార్జ్ విజయరాజు,మైనార్టీ చైర్మెన్ దాదాగాంధీ పాల్గొన్నారన్నారు.ఆ సమావేశానికి తాను హాజరై కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే సీట్లతో పాటు ఏడు రాజ్యసభ సీట్లు కేటా యించాలన్నారు. మైనార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కులమతాలకు అతీ తంగా అందరూ సహకరించాల న్నారు.మదనపల్లె నియోజక వర్గంలో ముస్లింలు అత్యధికంగా ఉండడం వల్ల ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని ముస్లిం లకే కేటాయించాలని కోరారు. ప్రతి జిల్లాలో చైర్మన్ పర్యటించి ముస్లింల స్థితిగ తులను తెలుసుకొని పార్టీలో ప్రాధాన్యత నివ్వా లన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయండి

## 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని పి.బొమ్మేపల్లి, ఒంటిమిద్దె, బి.ఆర్ కొట్టాల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు రాజారెడ్డి (రాజశేఖర్ రెడ్డి) సమక్షంలో భూపేష్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మీ చేరికతో గ్రామం లోనే కాక జమ్మలమడుగు టీడీపీకే బలంచేకూరిందన్నారు.పార్టీ అభి వృద్ధి చెందాలంటే ఈ రెండు నెలలు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. టిడిపి, దేవగుడి కుటుంబం అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారు బుర్ర హరినాథ్ రెడ్డి ఉప్పులూరు చౌరెడ్డి, నారాయణరెడ్డి, రామ్మోహన్, గోపాల్, బాను ప్రసాద్, చౌడయ్య, పెద్ద చౌడయ్య, మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి, బాబుల్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, అంకన్న, మధు, బి. ఆర్ కొట్టాల రాంబాబు, రసూ ల్ నాయక్ ఇంకా 30 మంది కలరు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివ నాథ రెడ్డి, దేవగుడి యూత్, కిరణ్ రాయల్, పొన్నతోట బ్రదర్స్, డాక్టర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ నలంద విద్యార్థి

**సిద్దవటం మేజర్ న్యూస్ :** బద్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనక్ పోటీలలో శ్రీ నలంద పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ 9వ తరగతి కి చెందిన జగన్మోహన్ అను విద్యార్థి అతి తక్కువ ఖర్చుతో మైక్రోస్కోప్ ను ఎలా తయారు చేయ వచ్చు అన్న అంశంపై ప్రాజెక్ట్ రూపొందించారని, ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైందన్నారు. ఈ మైక్రోస్కోప్ ద్వారా అతి సూక్ష్మమైనటువంటి జీవులను వాటి ఆకారాలను, పత్రం యొక్క అంత నిర్మాణాలను, కణజాల నిర్మాణాన్ని వాటి ఆకారంను గుర్తించొచ్చున న్నారు.ఈవిద్యార్థికి కడప జిల్లా సర్వశిక్ష అభియాన్ అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి జిల్లా అధికరుల చేతులమీదుగా ప్రశంసా పత్రముతో పాటుగా షీల్డ్ ను అందజేశార న్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పాఠశాల సైన్స్ గణిత ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణమ్మ, ఈశ్వరమ్మ, భార్గవి, అరుల్ మేరీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల అధ్యాపక బృందం యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించినట్లు వారు తెలిపారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించాం

## ఈఆర్వో,ఆర్డీవో వెంకటేశ్వర్లు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పారదర్శక ఓటరు జాబితాను రూపొందించామని ఈఆర్వో, ఆర్డీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఏవైనా అభ్యంతరాలు అందితే ఎప్పటికప్పుడు జాబితా సవరించడం జరుగుతోందని అన్నారు.ఆదివారం పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాపై, ఎన్నికల సన్నద్ధతకు చేపట్టిన చర్యలను వివరిస్తూ పులివెందుల ఈఆర్వో, ఆర్డీవో వెంకటేశ్వర్లు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 22వ తేదీన ఓటర్ల తుది జాబితా ముసాయిదా విడుదల చేయడం జరిగిందన్నారు. పులివెందుల అసెంబ్లీ (129) నియోజకవర్గానికి సంబంధించి 301 పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు సమాచారం అందించడం జరిగిందన్నారు. ఈ తుది జాబితా (ఎలక్టోరల్ రోల్ ప్రత్యేక సవరణ 2024)లో 110829 మంది పురుష ఓటర్లు, 1,16,605మంది మహిళ ఓటర్లు, 19 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి..మొత్తం2,27,453మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. అలాగే నియోజక వర్గంలో 403 సర్వీసు ఓటర్లు ఉన్నారన్నారు.ఫైనల్ పబ్లికేషన్ 22-01-2024 ప్రచురణ ప్రకారం మొత్తం చేర్పులు 7,811 కాగా తొలగించిన ఓటర్లు 5,735గాన మోదయ్యాయన్నారు.తుది జాబితా ప్రకటించిన అనంతరం పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి 10.02.2024 వరకు.. ఫారం-6 (1003), ఫారం-7 (347), ఫారం-8 (1185) మొత్తం 2535 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయన్నారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతోసంబంధిత ఫారంలో, ఆన్లైన్ ద్వారా అందే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తహశీల్దార్ రమేష్ బాబు, ఎలక్షన్ డీటీ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు



**కడప మేజర్ న్యూస్ :** వీరపు నాయునిపల్లి మండలం, లింగాల గ్రామ ప్రజలు గత 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు మంచినీటి కోసం సుమారుగా అర్థ కిలోల మీటర్ దూరాన ఉన్న పొలాల దగ్గరికి వెళ్లి మోటర్ బోరు దగ్గర నుండి త్రాగునీరు తెచ్చుకోవడం జరుగుతుందని మా సమస్యలు ఏ అధికారి, ఏ రాజకీయ నాయకులు పట్టించుకోన పాపాన పోలేదని వాపోయారు. ఇంతకు మునుపు మా గ్రామంలో బోరు వేసి మోటర్ తగిలించినారు. ఆ బోర్ లో ఉన్న మోటార్ కూడా తీసుకుపోయారన్నారు. మా గ్రామంలో చేతిబోరు ఉండేది ఆ బోర్ కూడా నీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు కనుక మా లింగాల గ్రామ ప్రజలకు సత్వరమే మంచినీటి సమస్య తీర్చగలరని అధికారులను, నాయకులను కోరడమైనదన్నారు..

# ప్రజాస్వామ్యమా...రాచరికమా...?

# ఎప్పుడూ పదవులు, సంపదపైనే దృష్టా...?



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల లోలినమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకుతాయిలాలేనా...?అబివృద్ధిఎది ?పులివెందుల అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం తెలుగుదేశం పార్టీకి వెళ్ళు వెత్తుతున్న ప్రజాస్వాందనకు కారణం వైకాపా ప్రభుత్వం వైపల్యమే కారణం.ఆదివారం పులివెందుల మున్సిపాలిటీలో యర్రగుడిపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ బీటెక్ రవి తో అడుగేద్దాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల ఇంచార్జ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బీటెక్ రవి) వారి సతీమణి లతా రెడ్డి టీడీపీ -జనసేనఉమ్మడిమ్యానిఫెస్టోలోప్రవేశపెట్టినసంక్షేమపథకాలగురించి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలకు వివరించడంజరిగింది.అ కాలనీలోని నాయకులు కార్యకర్తలు పులివెందులమున్సిపాలిటీనాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# నిందితుడు అరెస్ట్

## పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల టౌన్ కదిరి రోడ్డులో గత నెలలో చోటు చేసుకున్నటువంటి చోరీ కేసులో నిందితున్ని అదుపులోనికి తీసుకొని అతని నుండి గొలుసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల అర్బన్ స్టేషన్లో ఏర్పాటు వినోద్ కుమార్, సిఐ శంకర్ రెడ్డి మరియు ఎస్ఐ అరుణ్ రెడ్డి విలేకరుల సమావేశంల వివరాలు తెలియజేస్తూ మహిళ ఒంటరిగా ఉండగా మాస్కు ధరించి కత్తి చూపించి మహిళపై దాడి చేసి ఆమె మెడలోని రెండు బంగారు గొలుసులని లాక్కొని అక్కడి నుండి పారిపోయిన సంఘటనపై బాదిత మహిళ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సిబ్బంది ముద్దనూరు రింగ్ రోడ్ ఉన్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని విచారించగా మల్లెల వెంకటేష్ వయసు 42 సంవత్సరములు , పులివెందుల టౌన్ కదిరి రోడ్లో బంగారు కేసులో నేరం ఒప్పుకోగా దొంగలించబడిన రెండు గొలుసులను అతని వద్ద నుండి స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ కార్యక్రమం

## 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందిస్తున్నటువంటి ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. ఆదివారం నగరిగుట్ట 26వ వార్డులో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వాలంటీర్లతో కలిసి కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డులను వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ గతంలో ఐదు లక్షల ఉండే ఈ పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో 25 లక్షల వరకు పెంచిందని, క్యాన్సర్ వారిపై పరిమితి లేదు అని, ప్రతి పేద కుటుంబం ఒక ఏడాది కాలంలో 25 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చునని, వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టిందని, ప్రతి ఇంటికి ఆరోగ్య సేవలు అందేలా ప్రణాళికలను రూపొందించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత కల్పించిందని కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ,ఏఎన్ఎం సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల ఉత్సవ విగ్రహ పూజ కార్యక్రమాలు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి గుడిలో నూతన శివపార్వతుల ఉత్సవ విగ్రహా లా చివరి రోజు పూజ కార్యక్రమంలో స్వామివారి కళ్యాణం ఘనంగా అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమం నిర్వహించినవారు ఉభయ దారులు అయినటువంటి వెన్నపూస మల్లికార్జున్ రెడ్డి దంపతులు ఈ పూజలు రుద్రా స్వామి మరియు వేద పండితుల సాక్షిగా జరిగినది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి పాలకమండలి సభ్యులు పొట్టిపాటి మాధవాచారి కాంబోజి మల్లికార్జున నంగి సోమేశ్వరమ్మ ఆలయ కార్యనిర్వహణాధికారి రమణ ఆలయ సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఎంతోమంది భక్తుల జనం పాల్గొన్నారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమంలో నిర్వహించినారు

# ఆదరించండి అండగా ఉంటాను

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లాపీలేరుకుచెందిన ద్విచక్ర వాహనాల మెకానిక్ కార్మికులు అందరూ తెలుగుదేశంపార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసి తమ మద్దతును ప్రకటించారు.వారు కిషోర్ కుమార్ రెడ్డి స్వగ్రామం నగిరిపల్లెకు చేరుకొని ఆయనకు షాలువాలతో సన్మానించి మద్దతు పలికారు.ఆయన వారిని సాదరంగా ఆహ్వానించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి మద్దత్తుగా నిలవాలనికార్మికులసమస్యలకుపరిష్కారమార్గంచూపిస్తానని,ఏ అవసర మొచ్చినా,కష్టమొచ్చినా,నష్టమొచ్చినాఅన్నివిధాలుగాఅందరికిఅండగా ఉంటా నని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత రమణా రెడ్డి, పీలేరుకు చెందినద్విచక్రవాహనమెకానిక్‌కార్మికులు,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# కార్యదీక్ష పరులు డాక్టర్ నాగుల అంకన్న

## రాయలసీమ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌కు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం సత్కారం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** కార్య దక్షత కలిగిన నాగుల అంకన్న ఆదర్శనీయమైన పాలనను అందించి రాయలసీమ విశ్వవిద్యాలయాభివృద్ధికి కృషి చేస్తారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలోని రాయలసీమ విశ్వవిద్యాలయానికి నూతన రిజిస్ట్రార్ గా నియమితులైన యోగి వేమన విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డాక్టర్ నాగుల అంకన్నను వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఘనంగా సత్కరించింది. పాత బస్టాండ్ సమీపంలోని జిల్లా కార్యాలయంలో డా.అంకన్నకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ సహ ఆచార్యులుగా వైవియులో ప్రవేశించి అసోసియేట్ ప్రొఫెసర్ గా ఎదిగిన డాక్టర్ అంకన్న విశ్వవిద్యాలయంలో వసతి గృహ సంక్షేమ అధికారిగా, కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్గా, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సభ్యులుగా, ఎగ్జామినేషన్ బ్రాంచ్ అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ గా, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్, పర్చేసింగ్ కమిటీ సభ్యులుగా ఇంకా పలు పరిపాలనాపరమైన విధులను నిర్వర్తించి విజయవంతంగా పూర్తి చేశారు. రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్గా సుపరిపాలన అందించ గలరని ఆశాభావం వ్యక్తం చేశారు. వైయస్సార్ రచయితల సంఘం గౌరవాధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మంచి అకడమీషియన్, సౌమ్యుడుగా డా. అంకన్న అందరి మన్ననలు అందుకున్నారని తెలిపారు. వై వి యు జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ మాట్లాడుతూ డాక్టర్ అంకన్న అమెరికా మాజీ ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ పైన పరిశోధన చేశారని అందువల్లే ఆ భావాలు ఆయనలో కనిపిస్తాయన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ సన్మాన గ్రహీతలో కలుపుగోలుతనం, శాంతియుత మనస్తత్వం కనిపిస్తాయన్నారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ అకడమీషియన్‌గా రాణించిన ఆయన విశ్వ విద్యాలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళతా రన్నారు. డా.వెల్లాల వెంకటేశ్వరచారి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ పెద్దిరెడ్డినీలవేణి, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కోశాధికారి డా.కొప్పోలి రెడ్డి శేఖర్ రెడ్డి, ప్రతినిధులు డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్‌జివిసాయిప్రసాద్,డాక్టర్‌అనుగూరి చంద్ర శేఖర్‌రెడ్డి,డా.కొండూరుస్వతంత్రబాబు, సంగీత విద్వాంసులు వలసిగాండ్ల సుధాకర్, వలసిగాండ్ల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా పల్లె పల్లెలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

## బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో తిప్పిరెడ్డి పల్లె, ఆదిరెడ్డి పల్లె, జంగం పల్లె , విశ్వనాధపురం, పలు గ్రామాలలో పల్లెకు పోదామని, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ మైదుకూరు కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ రైతులను ప్రజల మధ్య కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరిస్తూ కరపత్రాలు మరియు కేలండర్ల ద్వారా అవగాహన పెంచుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ దేశ భవిష్యత్తుపై పూర్తి అవగాహనతో ప్రజాపాలన చేస్తున్నారని పల్లె ప్రాంతా అభివృద్ధి నుండి పట్టణ ప్రాంత డెవలప్మెంట్ వరకు ప్రతి పథకం పేదవారు నుండి అందరికీ ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవడంలో చాలామంది విఫలంఅవుతున్నామనిపల్లెకుపోదామని కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వాల పథకాలు వాటి ద్వారా లాభాలు గురించి పల్లె పల్లెనా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామకృష్ణప్రవాసకార్యకర్త,రూలర్‌అధ్యక్షుడు రమణ శంకరు మైదుకూరు మండలము గ్రామ కన్వీనర్ సుధాకర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బీసీలకు ద్రోహం చేసిన వైకాపాకు ఓటుతో బుద్ధిచెబుదాం

## – టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్



**గుర్రంకొండ,మేజర్‌న్యూస్ :** బీసీలకు ద్రోహం చేసిన అధికార వైకాపాకు త్వరలో జరుగబోవు ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెబుదామని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంట్,పీలేరు నియోజక వర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనలతో శనివారం గుర్రంకొండ మండల కేంద్రంలో జయహో బీసి సమావేశం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాజిల్లాబీసీసెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల ఓట్లతో గద్దెనెక్కిన వైకాపా ప్రభుత్వం ఈ ఐదేళ్లలో వారికి తీరని ద్రోహం చేసిందన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లు తగ్గించి బీసీలపై అక్రమ కేసులు పెట్టి,తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోం దని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీసీలను మరోసారి మోసం చేసేందుకు వైకాపా నాయకులు పన్నాగం పన్నుతున్నారన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని బీసీలందరూ సమిష్టిగా పనిచేసే తెలు గుదేశం – టిడిపీ కూటమిని గెలిపించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోరాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, పార్లమెంట్ కురబ సాధికార సమితి కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, మండల కన్వీనర్‌జగదీష్,రజక సాధి కారసమితిజ్ఞానమూర్తి, వేణుగోపాల్, మురళి, నౌషా ద్‌బాషాటీడీపీ,జనసేన నాయ కులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## – 30 వసంతాల అనంతరం కలిసిన విద్యార్థులు



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులు అయిపోగానే ఉన్నత చదువుల కోసం పాఠశాల విడిచి వెళ్లక తప్పదు. పాత నేస్తాలు, పాత జ్ఞాపకాలు, నెమరు వేసుకుంటూ ఒకచోట కలవాలనే ఉద్దేశంతో ఉన్నవారు చాలా ఎక్కువ వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు, తమ ఉన్నతిని ఉపాధ్యాయులకు స్నేహితులకు సన్నిహితులతో చూపించుకుని, ఒకే చోట కలుసుకుని గడిచిన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ కలుసుకోవటానికి ఏర్పాటు చేయడంలోనే ఆత్మీయ సమ్మేళనం ఏర్పడుతుంది. విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకొనే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–93 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ అధ్యక్షత వహిం చారు. ఆయన మాట్లా డుతూ పూర్వపు విద్యార్థులలో ఉపాధ్యాయులలో మరణించిన వారికి రెండు నిమిషాల పాటు నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరంసుమారు 30 ఏళ్ళ క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలు సు కుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తీర్మానాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి (పిఈటి ) వేణుగోపాల్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్, పూర్వ ఉపాధ్యాయరాలు రాజేశ్వరికి శాలువాలు జ్ఞాపకలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పొన్నా. శివయ్య ఆవుల ప్రతాప్ (మాజీ ఎంపీటీసీ ), రమణయ్య, మద్దూరు శివశంకర్,ఓ చంద్రమౌళి,గణ శంకర్, రంగ లక్ష్మి కె. గురువయ్య, మస్తాన్, ఓబులేసు, రాము, ప్రభా కర్, ఈశ్వర మ్మ, ఉమాదేవి, శివభారతి, తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు ఎన్.చంద్రకళ కృషి అమోఘం



## – కొనియాడి,సన్మానించిన ప్రముఖులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మానవ హక్కుల పరిరక్షణకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ నడిమింటి చంద్రకళా రెడ్డి సేవలు అమోఘమని ప్రముఖులు కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతైనా అవసరమని ప్రధానంగా మహిళలు ఆ చట్టాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఫోరం ఫర్ ఆర్.టి.ఐ సంఘం జాతీయ అధ్యక్షులు పత్తిపాటి చంద్రమోహన్ తెలియజేశారు. కర్నూలులో ఆ సంఘం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలోని చట్టాన్ని తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.చట్టాల గురించి తెలిసిన వారికి సంఘంపై పట్టు ఉంటుందన్నారు.విద్యతోనే అది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రధానంగా మహిళలు చట్టాలపై అవగాహన చేసుకుంటే వారికి పుట్టే బిడ్డలతో భవిష్యత్ తరాలకు వారు మార్గదర్శకులయ్యే అవకాశం ఉంటుందన్నారు.అనంతరం ఫోరమ్ ఫర్ ఆర్టిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డి మాట్లాడుతూ మానవుని జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.అంతేకాకుండా చట్టాల గురించి తెలియకుంటే మనిషి జీవితం వ్యర్థమన్నారు.ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.చట్టాలపై అవగాహన ఉన్న వ్యక్తులు సొసైటీలో రాణిస్తారని తెలియజేశారు. మనిషికి ప్రజాస్వామ్యం కల్పించిన హక్కులకు భంగం వాటిల్లితే న్యాయస్థానాల ద్వారా సాధించుకోవచ్చునని చెప్పారు.అంతే తప్ప వెనకడుగు వేయవద్దని హితవు పలికారు.ఇందులో భాగంగా ఏపీ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ మహిళరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడిమింటి చంద్రకళారెడ్డిని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు పత్తిపాటి చంద్రమోహన్ ఫోరం ఫర్ ఆర్టిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా నియమించారు.తనపై ఎంతో నమ్మకం ఉంచి ఫోరమ్ ఫర్ ఆర్టిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు సంతోషంగా ఉందని మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని తెలియజేశారు.అనంతరం జాతీయ అధ్యక్షులు పత్తిపాటి చంద్రమోహన్ ను పూలమాల,శాలువా పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అదేవిధంగా నడిమింటి చంద్రకళారెడ్డిని ఆ సంఘం పెద్దలు సభ్యులు శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

# చిన్నారుల భవితకు భరోసా సీసీఎఫ్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్

## యూటిఐ డిస్ట్రిబ్యూటర్ ఏవీఎస్ చంద్రారెడ్డి..



**కడప మేజర్‌న్యూస్ :** చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు యుటిఐ చిల్డ్రన్స్ కెరీర్ ఫండ్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ లో పెట్టుబడులు పెట్టడం ఎంతో ఉత్తమమని యుటిఐ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ ఏవీఎస్ చంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని గుండా బజార్ లో ఉన్న యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.2 లక్షల 50 వేలు ఈ పథకంలో పెట్టుబడిపెట్టాలన్నారు.21 సంవత్సరాల తర్వాత పత్రం నందు రూ.25 లక్షలు పైన చూస్తారని చెప్పారు. ఆ తరువాత రూ 50 లక్షలు ఆపైన చూస్తారని తెలిపారు. పెట్టుబడి పెట్టదలచినవారు పథ కము ఆర్ఓఎం, ఓడి చూడాలని సూ చించారు. ఈపథకంలోపెట్టుబడి పెట్టినట్లయితే తల్లిదండ్రులు తమ పిల్లల కోర్కెలు, ఆశయాలు నెరవేర్చ వచ్చని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు ఈ పథకానికి అర్హులన్నారు. పాన్ కార్డ్, ఆధార్ కార్డు, ఫోటో, బ్యాంక్ చెక్, పిల్లలబర్త్‌సర్టిఫికెట్ తో తమ కార్యాలయాన్నిసంప్రదించాలని సూచించారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు బాటలు వేసి వారిని ఇంజనీర్లు, డాక్టర్లు, సైంటిస్టులు, పైలట్ లాంటి ఉన్నత కోదాడలో చూడాలని ఆయన ఆకాంక్షించారూ..

# సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీ సదుపాయం కల్పించాలి




## – ఆంధ్ర సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటీజన్లకు రైల్వే రాయితీని కొనసాగించాలని కోరుతూ ఆంధ్ర సీనియర్ సిటిజన్స్ నిరసన వ్యక్తం చేశారు. మదనపల్లె పట్టణం స్థానిక జిఆర్టీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సందు ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ,కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షులు శకుంతలమ్మ,ఉపాధ్యక్షులుజగన్ మోహన్, ఆర్గనైజర్ కృష్ణ మూర్తిలు ఆదివారం సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మునిగో పాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సీటిజన్లకు రైల్వే రాయితీని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.రైల్వేమంత్రి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలనికోరుతూఆంధ్ర సీనియర్ సిటిజన్స్ రైల్వే రాయితీని కల్పించాలని నినాదా లతో నిరసన తెలియజేశామన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వే రాయితీ తమ హక్కు అని చెప్పారు.ఎయిర్ ఫోర్స్ గ్రూపుకెప్టెన్ డాక్టర్ పరంధామ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం యువతకు పెద్దలను గౌరవించడం గురించి శిక్షణ ఇవ్వాలనిసలహాయిచ్చారు.డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలలో సీనియర్‌సిటిజన్లకుప్రాముఖ్యతనివ్వా లని చెప్పారు. ఆర్గనైజర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ అసోసియేషన్ నిధులను సీనియర్ సిటిజెన్స్ సంక్షేమానికి వినియోగించాలన్నారు.ప్రభాకర్‌మూర్తి మాట్లాడుతూ 2024 మార్చి 10వ తేదిన దృష్టి కంటి ఆసుపత్రి వారి ద్వారా ఉచిత కంటి పరీక్ష శిబిరము నిర్వహిస్తామని చెప్పారు. సి.ఇనూ న్యాయల్ రాజ్ డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచిత ఐ క్యాంపునిర్వహిస్తామనిచెప్పారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య,కృష్ణ కుమార్, ధనలక్ష్మి, వేమయ్య, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, శకుంతలమ్మ, జగన్మోహన్ తోపాటు సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలనలో శ్రీశైలం పవిత్రత ప్రశ్నార్థకంగా మారింది

## పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటైనటువంటి శ్రీశైలం శ్రీశైలం ఒకటి ఎందుకనగా జ్యోతిర్లింగాల్లో రెండవ జ్యోతిర్లింగం అలాగే శక్తి పీఠాల్లో తొమ్మిదవ శక్తిపీఠంగా వెలసి ఉన్నటువంటి పవిత్ర పుణ్యం క్షేత్రం శ్రీశైలం అటువంటి పుణ్య శ్రీశైలంలో నిత్యం ఏదో ఒక అపచారం జరుగుతూనే ఉంది ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ఈ సందర్భంగా రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో నంద్యాల జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రంలో మొన్న మద్యం, మాంసం పట్టుపడింది, నిన్న.. భూకబ్జాలకు దిగారు, నేడు ఏకంగా ప్రసాదంలో ఎముక వచ్చింది. ఇది చాలా దారుణం, పాపం కూడా! ఇంత జరిగినా ఎమ్మెల్యే, ఎంపీ, ఈవో ఒక్కరు నోరు మెదపలేదు. ఇదంతా చూస్తుంటే కావాలనే శ్రీశైలంలో కుట్ర జరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. అలాగే ఈ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఎక్కువగా అన్యమతస్తులు అటు ఆలయంలోగానిఆలయంబయట గాని పని చేస్తున్నారు అటువంటి వారందరినీ కూడా వేరు ప్రభుత్వ కార్యాలయాలకు పంపాలని అలాగే ఆలయం చుట్టుపక్కల అన్యమతస్తులు వ్యాపారం చేసుకునే వారందరినీ కూడా వేరే చోటికి పంపాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మూర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి ఎస్సీ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి మండల ఉపాధ్యక్షులు రేణు ప్రసాద్ రాజు బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ పి మహేష్ బాబు బిజెపి నాయకులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

# పలు కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండలంలోని చిలమకూరు గ్రామంలోని సియస్ ఐ చర్చి ప్రాంగణంలో గల కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి పలువురు నాయకులతో కలసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం మేకల బాలయ్య పల్లె గ్రామంలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, మండల వైస్ ఎంపీపీ శీనయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రజలకు న్యాయం...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో సోంపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లి గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల గ్రామానికి పోదాం, పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోచేపట్టినప్రజల కోసం చేపట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి ,మండల అధ్యక్షుడు పీవీ జయరాం రెడ్డి, జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేష్, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ సాయి కుమార్,శివ, సహదేవ రెడ్డి, సోముపాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయ కార్యదర్శిగా జోగినేని సుబ్బారావు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం మండల ఉపాధ్యక్షుడిగా, మండల కన్వీనర్‌గా గతంలో నా సేవలను గుర్తించి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా జోగినేని సుబ్బారావును నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను గుర్తించి నియమించినందుకు, కన్వీనర్ గడ్డం చెంగల్ రాజుకి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్కి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ వర్మ కి, కిసాన్ మోర్చా స్టేట్ హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా సీనియర్ నాయకులు బత్తల సుబ్రమణ్యం కిసాన్ మోర్చా జిల్లా మీడియా సెల్ కన్వీనర్ గడికోట సాంబశివరావు , కుశల్ యాదవ్ , రవితేజ , సూర్య బిజెపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీకి చెందిన 30 కుటుంబాలు జనసేనలో చేరిక



**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గంలో కె.వి పల్లి మండలానికి చెందిన 30 కుటుంబాలు వైసిపి సానుభూతిపరులు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్య దర్శి కలప రవి మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ ఉపాధ్యక్షుడు గురు మోహన్ కార్యదర్శి గజేంద్ర నవీన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జనసేన పార్టీలో పార్టీలో చేరటం జరిగింది ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ జనసేన పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ నీ వస్తుందని తెలియజేస్తూ పార్టీ ఎప్పుడు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుంది యువతకు మంచి జరగాలంటే జనసేన పార్టీ టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు మంచి జరుగుతుందని తెలియజేయడం జరిగింది పార్టీలో చేరిన వైసిపి కార్యకర్తలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చడం వల్ల పార్టీలో చేరడం జరిగిందని పార్టీ కోసం మేము నిరంతరం కష్టపడి పనిచేస్తామని తెలియజేశారు అనంతరం వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు సురేష్ చిట్టిబాబు కె.వి పల్లి ఆనంద్ రెడ్డి శేఖర్ కొట్టే రెడ్డి శేఖర్ అజయ్ కుమార్ నాగ మహేష్ రాజశేఖర్ సురేష్ వేణుగోపాల్ లక్ష్మీపతి విజయ్ కుమార్ కుంచ శ్రీనివాసులు రవి మనుబోతు రవి రొంపిచర్ల మండల అధ్యక్షుడు శేఖర్ మారెళ్ళ శ్రీకాంత్, రెడ్డి ప్రసాద్ , హేమంత్ కార్యకర్తలు చేరడం జరిగింది.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ప్రజల ఆరోగ్యం కొరకు ఉచిత వైద్యం

శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ - ప్రజలకు చెకప్‌తో పాటు ఉచితంగా మందులు



మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న డాక్టర్లు

**వల్లూరు మేజర్ న్యూస్ :** ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు, వల్లూరు మండల ప్రజలకు ఉచితంగా వైద్యం అందించలనే ఒక సేవ గుణంతో మండల పరిధిలోని గణేష్ పురం బస్టాండ్ దగ్గర ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించి మండల ప్రజలకు ఫిజీషియన్ షుగర్ వ్యాధి నిపుణులు ఎండి జనరల్ డాక్టర్ సునీల్ దత్తు, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నరేంద్ర నాథ్ రెడ్డిలతో వైద్యం అందించి ఉచితంగా మందులు ఇచ్చారు, సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్న మేము ప్రజల ఆరోగ్యం నిమిత్తం ఆదివారం ఉచ్చితంగా మెడికల్ క్యాంపు నిర్వహించి అన్ని రకాల చెకప్ లు చేపించి ఉచితంగా మందులు పంచడం జరిగిందన్నారు, మందులు సహకారం అందించిన రాజాకు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అన్ని విధానం సాకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు, అనంతరం అడిగిన వెంటనే ఉచితంగా వచ్చి వైద్యం అందించిన డాక్టర్లకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు మరిన్ని సేవలు చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏపీజీపి అసిస్టెంట్ మేనేజర్‌లు శ్రీనివాసులు రెడ్డి, నారాయణరెడ్డిలు, శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి),తాడిగొట్లరమణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, గౌస్ బాషా, మహేష్, సురేష్, లక్ష్మయ్య, సుబ్బారెడ్డి,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు..



డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## బాబావల్లి ఆధ్వర్యంలో వైసీపీలోకి యువకులు చేరిక

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక కొత్తపల్లె పంచాయతీలో ఆదివారం ఉదయం శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో అమృత నగర్ చెందిన యువ నాయకులు బాబావల్లి ఆధ్వర్యంలో అమృతనగర్ చెందిన యువకులు భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నుంచి వైసిపి పార్టీ లోకి చేరారు. వీరంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు , స్థానిక శాసన సభ్యులు రాజమల్లుబాటలోనడవాలనిఆయనచేస్తున్న, పేదలకు చేస్తున్న సేవ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులు



నచ్చి పార్టీలో చేరారు. వీరంతా కొత్తగా ఓటర్లు కావడంవిశేషం. ఈకార్యక్రమంలో అమృత నగర్ 17వ వార్డుమెంబర్‌చికెన్‌భాష,ఇస్సాక్, గోరే, షేక్‌నూం భాషా, బాబా ఫక్రుద్దీన్, అజీస్, అంజుమన్, చరణ్, బాలయ్య,నాయబ్‌బాషా తదితరులు పార్టీలో చేరారు.

## ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఆయా వార్డుల పరిధిలో బూత్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో కౌన్సిలర్ కిషోర్, పదో వార్డు పరిధిలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ మరియు 20 వార్డు పరిధిలో కౌన్సిలర్ శ్యామలాదేవి ఆధ్వర్యంలో ఇంటింటా సమగ్ర సర్వేలో భాగంగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగ పరచుకునేలా, ఓటర్ జాబితాలో డబల్ ఇంట్రీలు, నకిలీ ఓట్ల గుర్తింపు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, వందేళ్లు పైబడిన వారిని ప్రత్యేక గుర్తింపు, డోరు నెంబర్లు లేని మరియు ఒకే డోర్ నెంబర్ పై పదుల సంఖ్యలో ఉన్న ఓట్ల వివరాలను సేకరించి మరియు ఏవైనా ఓటర్ అభ్యంతరాలను నమోదు చేసుకుంటూ సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు నరసారెడ్డి, కిరణ్ మరియు ఆయా వార్డు పరిధిలోని ఓటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల మీద ప్రజలకు అవగాహన కోసమే 'పల్లెకు పోదాం'

**అట్లూరు, మేజర్ న్యూస్:** ఏపీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం అట్లూరు మండలం, అట్లూరు గ్రామంలోని ఎస్సీ , ఎస్టీ కాలనీలలో పల్లెకు పోదాం' అనే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి అందుతున్న పథకాల మీద ప్రజలకు కరపత్రాలు, క్యాలెండర్లు పంచుతూ అవగాహన కల్పించారు , భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ భవిష్యత్తుపై పూర్తి అవగాహనతో ప్రజాపాలన చేస్తున్నారని ,కేంద్ర ప్రభుత్వంద్వారాఅందించేపథకాలనుప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని బిజెపికడపపార్లమెంట్‌కన్వీనర్‌బొమ్మనసుబ్బరాయుడుఅన్నారు అట్లూరు బిజెపి మండల అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, బిజెపి మండల నాయకులు తిరుపాల్, వంశీ, బూత్ కమిటీ సభ్యులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



సూర్య

## రామాలయం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న పుట్టా సుధాకర్ యాదవ్



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలం ఎర్రబెల్లి గ్రామపంచాయతీ పరిధిలో గోపులాపురం గ్రామంలోని శ్రీ సీతారామలయ ఆలయంనకు భూమి పూజ మహోత్సవం కార్యక్రమంనిర్వహించారు. ఆదివారం గోపులాపురం గ్రామంలో నిర్వహించిన నూతన రామాలయం భూమి పూజలో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్చార్జి తిరుమల తిరుపతి దేవస్థానంలో మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుధాకర్ యాదవ్ ను పూలమాలతో సత్కరించడమైనది. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు పాపినేని రాంబాబు, పొలిమేర రవీంద్ర రెడ్డి, తాహిర్ హుస్సేన్, అందే శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి , రామసుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల మోడల్ టౌన్లో భాగంగా అత్యంత సుందరీ కరణ గా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయుటకు ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదర్శంగా తీసుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక గరండల్ బ్రిడ్జి దగ్గర ఆవిష్కరించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , ఛైర్మెన్ వరప్రసాద్ మరియు స్థానిక ఎస్సీ బిసి నాయకుల బృందం తో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగింది. అందులో భాగంగా శిల్ప కళాకారుడి తో ప్రత్యేకంగా కళాత్మకంగా రూపొందించిన అంబేద్కర్ విగ్రహం కూడా పులివెందులకు చేరుకోవడం జరిగింది.

## రూ.3 లక్షల విరాళాలతో రోడ్డు నిర్మాణం



**సిద్దవటం మేజర్న్యూస్ :** సిద్దవటం మండలంలోని పి. కొత్తపల్లి పెన్నానదిలో రూ.3 లక్షల విరాళాలతో గ్రామస్తులు ఆదివారం రోడ్డు నిర్మాణం చేపట్టారు. వెంకటాయపల్లి, పొన్నవోలు, పి.కొత్తపల్లి, చల మారెడ్డి కొట్టాలు, గొల్లపల్లి గ్రామాల ప్రజలు కడపకు చేరాలంటే సుమారు 40 కిలోమీటర్లు ప్రయాణిం చాల్సి ఉంది. సమీపంలోని ఖాదర్ బంగ్లా- మాచుపల్లి పెన్నానదిపై వంతెన నిర్మించకపోవడంతో వారు కడపకు వెళ్లడానికి తక్కువ దూరంలోఉన్న పి. కొత్తపల్లి -టక్కోలు పెన్నానదిపై రోడ్డు నిర్మించుకున్నారు.

# టైక్వాండో వ్యాయము ప్రతి వ్యక్తిలో ధైర్యాన్ని నింపుతుంది

### టైక్వాండో మాస్టర్ జిలాని భాష



**మైదుకూరు మేజర్ న్యూస్ :** స్వీయ క్రమశిక్షణ , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం. మరో మాటలో చెప్పాలంటే, శరీరం ఇంకా మనస్సు మధ్య సమతుల్యత. శిక్షణ ద్వారా విద్యార్థి ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యం , సమన్వయం , ఆత్మరక్షణ,టైక్వాండో మాస్టర్ జిలాని భాష ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ నుండి ర్యాలీగా బద్వేల్ రోడ్లో ఉన్నటువంటి ఆల్ఫెట్ లిగోరి స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని 2024 సంవత్సరం లిగోరి స్కూల్ నందు కొత్త బ్యాచ్ తో క్లాసులు ప్రారంభమవుతాయని అలాగేమైదుకూరు లోని కడప రోడ్లో జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ నందు కరాటే టైక్వాండో ఉదయం క్లాసులు నిర్వహించబడుతుందని ఇందులో భాగంగా మైదుకూరులో అనేక మంది విద్యార్థులు టైక్వాండో నేర్చుకుంటున్నారని ఇప్పటికీ చాలా వరకు బ్యాచులవారుగా నేర్పడం జరిగిందని సమ్మర్ హాలిడేస్ లో టైక్వాండో కరాటే ప్రత్యేక క్లాసులు ప్రారంభమవుతాయని జిలాని భాష తెలిపారు. సీనియర్ తైక్వాండో బ్లాక్ బెల్ట్ బాలశివ కళాశాల వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి కళ్యాణ్,సీనియర్ తైక్వాండో కోచ్ సాగర ఝాన్సీ, పిరయ్య, చంద్రబాలాజీ విద్యార్థిని విద్యా ర్థులను



ఎంతగానో అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా టైక్వాండో మాస్టర్ జిలాన్ భాష మాట్లాడుతూప్రతి వ్యక్తిలో ధైర్యాన్ని నింపడానికి కరాటే ఎంతో అవసరం అని తనకు తానుగా కరాటి ఒక ఆయుధంల పనిచేస్తుందనిక్రీడాకారులను అభినందించి విద్యలోనే కాదు ఎలాంటిక్రీడల్లో కూడా విద్యార్థులు పాల్గొని వారి సామర్థ్యాన్ని చాటిచెప్పాలని కోరుతూ తెలపడం జరిగింది. టైక్వాండో అనేది ఒక కొరియన్ యుద్ధకళ, దక్షిణ కొరియా యొక్క జాతీయ క్రీడగా చెప్పవచ్చు. కొరియన్లో, టై అంటే "పాదంతో దాడి చేయడం లేదా పగలుకొట్టడం"బీ కోం అంటే "పిడికిలితో దాడి చేయడం లేదా పగలుకొట్టడం"బీ, డో అంటే "మార్గం,"పద్ధతి," లేదా "కళ." దీని ప్రకారం, టైక్వాండో అనేది సాధారణంగా "పాదం , పిడికిలి ఉపయోగించే విధానం" లేదా "తన్నడానికి , గుద్దడానికి ఒక పద్ధతి"గాఅనువదిం చవచ్చు. కొరియాలో అనేక అంతర్యుద్ధాలు , జీవిత కష్టాల కారణంగా ప్రజలు స్వీయ-రక్షణ సాధనంగా దీనిని సృష్టించారు. సిడ్నీలో జరిగిన 2000 ఒలింపిక్ క్రీడలలో ఇది అధికారిక ఒలింపిక్ క్రీడగా మారగలిగింది. ఇది కేవలం యుద్ధ కళ కంటే ఎక్కువ. కాబట్టి ఇది కేవలం చేయి పాదాల ద్వారా పోరాటం మాత్రమే కాదు, ఆలోచనా విధానం, స్వీయ క్రమశిక్షణ , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించు కోవడం. మరో మాటలో చెప్పాలంటే, శరీరం ఇంకా మనస్సు మధ్య సమతుల్యత. శిక్షణ ద్వారా విద్యార్థి ఆత్మ విశ్వాసం , క్రమశిక్షణ , శారీరక ఆరోగ్యం , సమన్వయం , ఆత్మరక్షణనుపెంపొందించు కుంటాడు. ఇది తరచుగా పోరాట క్రీడగా అభ్యసించబడుతుంది. టైక్వాండో ఇతర ఆసియా యుద్ధ కళలతో అనేక సారూప్యతలను పంచుకున్నప్పటికీ, ఇది అనేక కీలక అంశాలలో వాటికి భిన్నంగా ఉంటుంది. టైక్వాండో కొరియా జాతీయ క్రీడ నుండి ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, అంతర్జాతీయ పోటీలను నిర్వహించి, ఒలింపిక్ క్రీడల కార్యక్రమంలో ఆధునిక పోటీ క్రీడగా పరిణామం చెందింది. వెయిట్ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 40 మిలియన్లకు పైగా అథ్లెట్లు డైనమిక్ ఫుల్-కాంటాక్ట్ పోటీ క్రీడలో శిక్షణ పొందుతున్నారు. టైక్వాండో కిక్కింగ్ టెక్నిక్లకు ప్రాధాన్యతనిస్తుంది, ఇది దక్షిణాది శైలుల పోరాట/మార్షల్ ఆర్ట్స్ కరాటే లేదా కుంగ్ ఫూ నుండి వేరు చేస్తుంది. కరాటే దృఢమైన స్థితిగతులు, శక్తి , బలంపై ఎక్కువ దృష్టి పెడుతుంది, అయితే టైక్వాండో వశ్యత, వేగం , చలనశీలతపై దృష్టి పెడుతుంది. అలాగే మాస్టర్ జిలాని భాష ఆధ్వర్యంలో మైదుకూరు 15 సంవత్సరాల నుండి రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో దేశ స్థాయిలో నిర్వహిస్తున్న కొరియా వారి సహకారంతో కరాటే పోటీల్లో మైదుకూరు తైక్వాండో ఎంతో అభివృద్ధి పరచడం జరిగిందని మరింత మంది క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ముందుకు వెళు తున్నామని ఇప్పటికీ 49 బ్లాక్ బెల్టులు రెండు స్టేట్ మెడలు రావడం జరిగిందని తెలిపారు.



# భాజపా మదనపల్లె పట్టణ అధ్యక్షుడిగా బర్నేపల్లె రవికుమార్

**- శుభాకాంక్షలు తెలిపిన ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు**



**మదనపల్లె,మేజర్న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణ అధ్యక్షుడిగా బర్నేపల్లె రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాజంపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బర్నేపల్లె రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ తన మీద నమ్మకంతో పట్టణ అధ్యక్షుడుగా నియమించడం హర్షణీయమన్నారు. భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తాన న్నారు. త్వరలో జరుగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మదనపల్లె నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడతానని స్పష్టం చేశారు. మదనపల్లెకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం,మెడికల్ కళాశాలకు కేంద్రం నుంచి నిధులు అధికంగా వచ్చేటట్లు చేసి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటికి కేంద్ర నిధులు సక్రమంగా వినియోగించడంలో తమ పాత్ర ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ,టీడీపీకి ప్రత్యమ్నాయం బీజేపీ మాత్రమేనని చెప్పారు. అందుకే చాలా మంది బీజేపీ విధానాల పట్ల ఆకర్షితులవుతూ పార్టీ చేరుతున్నారని తెలిపారు. మోడీ, అమిత్ షా నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తోందని పేర్కొ న్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాజంపేట బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,యల్లంపల్లె ప్రశాంత్ ఇతర పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నానన్నారు. నూతన పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లి రవికుమార్కి పలువురు భాజపా నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ముగిసిన అమ్మవారి పార్వేట ఉత్సవం



**లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ :** అనంతపురం గంగమ్మ దేవత ఆలయంలో నిర్వహించిన పార్వేట ఉత్సవం ఘనంగా ముగిసింది. పార్వేట అమావాస్య మొదలుతో ఆలయ అర్చకత్వం ను ఆదిమూలం వంశీయులు నుండి చెల్లు నారాయణ వంశీయులకు అప్పగించినట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు పేర్కొన్నారు. పార్వేట ఉత్సవం సందర్భంగా అటు చెల్లు వంశీయులు తో పాటు ఆదిమూలం వంశీయులు కూడా గంగమ్మ దేవతకు బోనాలు సమర్పించి భక్తులకు అన్న ప్రసాధాలను అందజేశారు. ఉన్న భక్తులు కూడా అమ్మవారికి బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించుకున్నారు. క్యూలైన్ల ద్వారా అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పింపజేసి అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. వేలాది మంది భక్తులు పార్వేట ఉత్సవానికి తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో జాతర సందడి నెలకొంది. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. మార్చి 11, 12 న జరగబోవు గంగమ్మ జాతరకు ఇప్పటి నుండే ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ముందు భాగంలో రూ.20 లక్షల పైబడి ఆలయ నిధులతో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. గంగమ్మ దేవత ఆలయముకు సంబంధించిన రూ.15 ఎకరాల 98 సెంట్లు భూమిని కలెక్టర్, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహకారంతో అమ్మవారి పేరిట ఆన్లైన్లో నమోదు చేయడానికి రికార్డులు కూడా సిద్ధంగా చేశామని ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహారెడ్డిలు తెలియజేశారు. పార్వేట ఉత్సవం సందర్భంగా అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తే అమ్మవారి అనుగ్రహంతో పాటు మంచి జరుగుతుందన్న నమ్మకంతో చుట్టుపక్క ప్రాంతాల భక్తులు ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా వేలాదిగా భక్తులు ఆలయముకు తరలివచ్చి అమ్మవారి ప్రసాదం కోసం ఎగబడ్డారు. లక్కిరెడ్డిపల్లె ఎస్సై ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో సమర్పణ దివస్ కార్యక్రమం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి సిద్ధాంతకర్త జన సంఘ్ జాతీయ అధ్యక్షులు పండిట్ దీన దయాలు ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ 'ఏకాత్మ మానవతావాద' సిద్ధాంతాన్ని , 'అంత్యోదయ' మంత్రాన్ని అందించి భారతీయ రాజకీయాలకు కొత్త కోణాన్ని ఇచ్చిన గొప్ప తత్వవేత్త, అజాతశత్రు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ అని అన్నారు వారి స్ఫూర్తితోనే నేడు భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టే పథకాలు దేశంలోని చిట్టచివరి వ్యక్తి వరకు అందే విధంగా అంథోదయ స్ఫూర్తితో బిజెపి పని చేస్తుందని వారి వర్ధంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ కోసం సమర్పణ దివస్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అన్ని శాఖలలో నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు వారి జీవితం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని వారి స్ఫూర్తితో అందరూ కలిసి పనిచేసే రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా పార్టీ నా అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ బిజెపిపట్టణప్రధానకార్యదర్శిజీకేనాగరాజు రాజంపేట మండల ఉపాధ్యక్షులు రేణు ప్రసాద్ రాజు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర ఆర్టిఐ సెల్ జిల్లా కన్వీనర్ పి మహేష్ బాబు బిజెపి నాయకులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం కార్యక్రమం



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** యదు వంశవృక్షం కువైట్ వారి ఆధ్వర్యంలో పెరుమాళ్ళ యక్షిత్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో వారి తల్లిదండ్రులు పెరుమాళ్ళ నరసింహ యాదవ్ ఉదయలక్ష్మి మరియు, పెంచలయ్య యాదవ్ సురేఖ సహకారంతో అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి యాదవ్, కావేటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

### – ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘాలచే ప్రత్యేక పూజలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలసిన ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మదనపల్లె ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు అనుబంధ సంస్థలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీవాసవి సుప్రభాతం,7 గంటలకు శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి గంగను తేవడం,8 గంటలకు వైశ్య పతాక ఆవిష్కరణ,అమర జీవుల ఆత్మశాంతికి సామూహిక ప్రార్ధనతోపాటు కులదేవత శ్రీవాసవి దేవికి కళశపూజ,9 గంటలకి అమ్మవారికి పంచామృతాభిషేకము,విశేష అలంకరణ కార్యక్రమము,10 గంటలకు హోమం నందు దంపతులచే గోత్రనామాల వారిగా ఎర్ర గంధపు ఆడ,మగ చెక్క బొమ్మల ఆహుతి,11.30 గంటలకు పూర్ణాహుతి,మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాల వియోగం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం,అనుబంధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఏడాది అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది సైతం ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగలా నిర్వహించా మన్నారు. భవిష్యత్తులో మరింత బ్రహ్మాండంగానిర్వహిస్తామనివారు వెల్లడించారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆత్మా ర్పణ దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన ఆర్యవైశ్య కుల బాంధవులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు.



## గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

### – ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జీ.వేణుగోపాల్

**వేంపల్లె మేజర్ న్యూస్:** కార్మికుల హక్కులపై ఈనెల 16న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జీ.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జీటి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సన్నాహ సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వేణుగోపాల్ మాట్లాడుతూ కార్మి కులు, రైతులకు బిజెపి ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. స్వామినాథన్ సిఫార్సు మేరకు రైతులు పండించే పంటలకు పెట్టుబడికి 50 శాతం కలిసి మద్దతు ధర చట్టం చేయాలని కోరారు. అలాగే నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి, కార్మికులందరికీ కనీస వేతనం కింద రూ.26 వేలు చెల్లించాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్చేశారు. విశాఖఉక్కుప్రైవేటీకరణ నిలుపుదల,ఉపాధిహామీపథకం 200 రోజులకు పెంచడం, కనీస వేతనం రోజుకు రూ. 600 చెల్లించాలని కోరారు. వివిధ సంఘాలు ఈ బంద్ లో పాల్గొని విజయవంతంచేయాలనిసూచించారు. ఈకార్యక్రమంలోఏఐటియూసిజిల్లాడిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా,జిల్లానేతపి.చంద్రశేఖర్,సిపిఐ కార్యదర్శివెంకటరాములు,భవననిర్మాణకార్మిక సంఘం నేతలుబాలాజీ,శీను,చలపతి,ఆశావర్కర్ల నాయకులు సునంద,శోభారాణి,మమత, జయమ్మ పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పక ధరించండి : ఎస్ఐ సుధాకర్



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేల్ సబ్ ఇన్స్పెక్టర్ మండలంలో అన్ని గ్రామాలను సుడిగాలి పర్యటన చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర వాహనదారులను ఆ గ్రామ ప్రజల కు అనేక విషయాల పైన అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల పట్ల అవగాహన, వాట్సప్ లో ఫేస్బుక్ ల ద్వారా తప్పుడు మెసేజ్లు పాస్ చేయడం, సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలి, రైతులు పొలాల దగ్గరికి వెళ్ళేటప్పుడు కచ్చితంగా టార్చిలైట్ పాదరక్షకులు తప్పక ధరించాలి, మీ కుటుంబానికి సంబంధించిన అమ్మాయిలు ఫోటోలు ఫేస్బుక్లో వాట్సాప్ లో పంపించకుండా జాగ్రత్తలు పాటించాలని, కొంతమంది వ్యక్తులు ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసి అనేక రకాలుగా ఇబ్బందికరమైన మెసేజ్లు పెడతారని ఎవరైనా అపరిమిత వ్యక్తులు ఫోన్లు చేసి మీ వివరాలు అడిగినప్పుడు జాగ్రత్తగా మీరు చెప్పకుండా ఉండాలని ,ప్రపంచంలో ప్రస్తుతం సైబర్ మోసాలు ఎక్కువయ్యాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. మీకు ఎలాంటి ఇబ్బంది కలిగిన 100 ఫోన్ చేయాలని ముఖ్యంగా మహిళలు దిశా యాప్ వారి మొబైల్ లో డౌన్లోడ్ చేసుకోవాలని తెలియజేశారు. వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని అతివేగంగా ప్రయాణించకూడదని వారికి హితోపదేశం చేశాడుఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసరుకి అరుదైన గౌరవం

### – ఐఈఈఈ నందు సీనియర్ మెంబరుగా గుర్తింపు



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈ.సి.ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పని చేస్తున్న డాక్టర్ సి.కుమార్ కు అరుదైన గౌరవం లభించిందని,ఐఈఈఈ నందు సీని యర్ మెంబరుగా (ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజ నీర్స్) గుర్తింపు లభిం చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పరిశోధన సంస్థ ఐఈఈఈ ద్వారా ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ విభాగా లలో జరుగుతున్న పరిశోధనలు బాహ్య ప్రపంచానికి తెలియజేయుటకు ఇంతకు ముందు జరిగిన పరిశోదలను కొత్తగా పరిశోధన చేయా లను కునే వారికి ఇది ఒక మంచి అవకాశ మన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పరిశోధలను చేయాలకున్న అధ్యాపకులకు రీసెర్చ్ స్కాలర్స్, ఐఈఈఈ ఎక్స్ప్లోర్ ప్రామాణికమైందిగా పరిగణింప బడుతున్నదన్నారు. డాక్టర్ సి.కుమార్ను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## రైతుల, కార్మికుల,ప్రజల మౌలిక వసతుల కల్పనకై ఉద్యమిస్తాం




**మైదుకూరు మేజర్న్యూస్ :** సిపిఎం కడప జిల్లా కార్యాలయంలో కడప జిల్లా సమగ్రాభివృద్ధి కోసం మధ్యతరగతి కార్మిక, కర్షక, ఆశ ,అంగన్వాడి, మున్సిపల్ ,గ్రామపంచాయతీ, వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తున్న ప్రజా సంఘాలతో అను సంధానమై జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పనిచేస్తున్న సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. చంద్రశేఖర్ని మైదుకూరు నియోజకవర్గ రైతుల, కార్మికుల,ప్రజల మౌలిక వసతుల కల్పనకై ఉద్యమిస్తూ అందులో భాగంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆవుల వెంకటరమణ ఉరఫ్ ఏవి.రమణ కలిసిరాబోయేఎన్నికల్లోమీపార్టీనాయకులు,కార్యకర్తలు, ప్రజా సంఘాల, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్నికల్లో నా విజయానికి దోహద పడాలని కోరడం జరిగింది. దీనికి స్పందించిన సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్మాట్లాడుతూ మీవినతిని మా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పార్టీనిర్ణయంమేరకుపనిచేస్తామనితెలియజేయడంజరిగింది. సిపిఎం జిల్లాకార్యదర్శిజి,చంద్రశేఖర్,రైతు నాయకులు ఏవి. రమణతో పాటు, సిపిఎం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు అన్వేష్, రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి. సహదేవుడు., పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో వైకాపా ప్రముఖులు

**పులివెందుల మేజర్ న్యూస్ :** స్థానిక బసిరెడ్డి పల్లి గ్రామ శివాలయం వద్ద ఉన్న కళ్యాణమండపం వద్ద జరిగిన వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పులివెందుల మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్ , ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప లు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం జరిగినటువంటి వివాహ వేడుకల్లో నూతన వధూవరులను వైకాపా ప్రముఖులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సంతోషంగా నూరేళ్ల జీవితాన్ని సుఖ జీవనం గడపాలని ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పాలన, ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధి చూసి వైసీపీ పార్టీలో చేరా

వేంపల్లె సురేంద్రనాథరెడ్డి - వైసీపీ లో చేరే వారంతా స్వచ్ఛందంగానే - ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జగన్ పాలన, ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు చేసిన అభివృద్ధిని చూసి వైసీపీ పార్టీలో చేరానని వేంపల్లె సురేంద్రనాథరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో వేంపల్లె సురేంద్రనాథరెడ్డి ఆయన అనుచరులు దాదాపు 300 కుటుంబాలతో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అనుకూల పాలన సాగుతోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ సంక్షేమ పాలనతో పాటు ప్రొద్దుటూరు లో ఆయన బాటలోనే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివృద్ధి, ప్రజా సేవ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ను, ప్రొద్దుటూరు లో రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని మూడో సారి గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన పట్ల, వైసీపీ హయాంలో పేదలకు అండగా నిలిచిన తీరు, నియోజకవర్గ వ్యాప్తంగా తాను చేసిన అభివృద్ధి పట్ల ఆకర్షితులైన వేంపల్లె సురేంద్రనాథరెడ్డి పార్టీ లో చేరడం శుభపరిణామ మన్నారు. కొత్తపల్లి పంచా యతీ లో సూరి స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, ప్రజలతో మమేకమైన వ్యక్తి అని, మాజీ ఎమ్మెల్యే, దివంగత ఎం. వి. రమణారెడ్డి కి స్వయానా బావమరిది అయిన ఈయన చేరికతో వైసీపీ బలం కొత్తపల్లి పంచాయతీలో రెట్టింపైంద న్నారు. ఆయన చేరికకు కృషి చేసిన వైసీపీ సీనియర్ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. టిడిపి వారు తమ వైసీపీ నాయకులను, కౌన్సిలర్లను ప్రలోభాలకు గురి చేసి పార్టీలోకి ఆహ్వానిస్తే, వైసీపీ లోకి మాత్రం స్వచ్ఛందంగా చేరికలు జరగడం ప్రజలు గమనిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, శివాలయం పాలకమండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘు రామిరెడ్డి, వైసీపీ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి, కల్లూరునాగేంద్రరెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, వరికూటి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాత్ర -2 దర్శకుడికి హార్సిలీహిల్స్ లో స్థలం కేటాయిస్తే ఊరుకోం

– పర్యాటక రంగ ఆదాయానికి గండికొట్టే చర్యలు మానుకోండి - టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు రాజకీయ స్వప్రయోజనాల కోసం యాత్ర -2 దర్శకుడు మహి వి.రాఘవకు 2 ఎకరాల స్థలం కేటాయిస్తే చూస్తూ ఊరుకోబోమని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్సిలీహిల్స్ దేశవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిందన్నారు.గతంలో 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత హార్సిలీహిల్స్ నందు క్రీడా మైదానం ఏర్పాటుకు 3.74 ఎకరాలు కేటాయించి,పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు.వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యాటక రంగాన్ని పూర్తిగా విస్మరించి,ఆదాయానికి గండి కొట్టిందన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి,ఆయన తనయుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిలపై సినిమా తీసినందుకు ఆ దర్శకుడికి హార్సిలీహిల్స్ నందు రూ.20 కోట్లు విలువ చేసే రెండు ఎకరాల భూమిని కేటాయించడం ఎంతవరకు సబబు అని సూటిగా ప్రశ్నించారు.ఆ దర్శకుడిపై అంత అభిమానం ఉంటే తమ సొంత ఆస్తులు రాసిస్తే బాగుంటుందని సూచించారు.ఇక్కడ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటే ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీలతో కలిసి టిడిపి పోరాటం చేసి,ఆ భూమిని కాపాడుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# తిరుమలలో నిశ్చితార్థం మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, తిరుమలలో వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తమ్ముడు అనిల్ కుమార్ రెడ్డి కుమారుని నిశ్చితార్థ మహోత్సవానికి శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ శుభ సందర్భంగా ఏపీఎండిసి ఎండి వెంకట రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లయ్యదారలు వేషధారణలతో గ్రామ గ్రామాన ప్రచారం...



మహాశివరాత్రి ప్రచారంలో మల్లయ్య దారులు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల సమీపంలోని మల్లయ్య కొండ మహాశివుని సన్నిధిలో మార్చి 8వ తేదీ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ పర్వదినాన్ని జయప్రదం చేయాలని మల్లయ్య దారులు తమ వేషధారణలతో గ్రామ గ్రామాన ప్రచారం చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా మల్లయ్య దారులు నెల రోజులుగా తంబళ్లపల్లి నియోజకవర్గంతో పాటు సమీప జిల్లా సరిహద్దుల్లోని గ్రామాలలో తమ విన్యాసాలతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వీరి ప్రచారానికి స్థానిక గ్రామస్తులు ముగ్ధులై వారికి సాదర స్వాగతం పలికి ఆదరించి తమకు తోచిన సహాయం అందజేస్తారు. మహాశివరాత్రి పర్వదినం రోజున మల్లయ్య కొండమహాశివునికిఊరేగింపులోమల్లయ్య దారులే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు.

# నా చిరకాల మిత్రుడు నల్ల బోతుల జ్యోతిశ్వర బాబుకు రెడ్యం సోదరుల పరామర్శ

– కడప ప్రభుత్వ ఆసుపత్రి సలహా మండలి సభ్యులుగా కలిసి పని చేశాం : రెడ్యం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** నా చిరకాల మిత్రుడు రాజంపేట పట్టణం సీనియర్ నేత నల్లబోతుల జ్యోతిశ్వర బాబు (60 )అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. జ్యోతిశ్వర బాబు చనిపోయిన సమయంలో ఏపీ ఎస్ఆర్టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అందుబాటులో లేనందున ఆదివారం రాజంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి వారి కుమారుడు డాక్టర్ అజయ్ తో పాటు కుటుంబ సభ్యులను తన సోదరుడు కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గుల్జార్ భాషతో కలిసి రెడ్యం పరామర్శించి, జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. తమ కుటుంబానికి అండగా ఉంటామని రెడ్యం భరోసా కల్పించడంతోపాటుధైర్యంచెప్పారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. జ్యోతి శ్వరబాబు ముగ్గురు పిల్లలు డాక్టర్లుగా ఎదిగినసమయంలోమరణించడంఅత్యంత బాధాకరందురదృష్టకరమనిరెడ్యం ఆవేదన వ్యక్త పరిచారు

# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పులివెందుల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప సహకారంతో మాస్టర్ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జానపద వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.గణనాయకాయ గణదైవతాయ గణాధ్యక్షాయ ధీమహి, అదివో అల్లదివో శ్రీహరి వాసము, ఓం మహాప్రాణ దీపం, హే కళ్ళజోడు కాలేజీ పాప జూడు, పుల్సార్ బైక్ మీద రారా ..ఎక్కుమామ బండిఎక్కు మామ, హే చుక్కల చున్నీకే నా గుండెను కట్టావే తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పులివెందుల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, నృత్య శిక్షకుడు సూర్య కుమార్, పరిపాలనా అధికారి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఆయా వార్డుల పరిధిలో బూత్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో కౌన్సిలర్ కిషోర్, పదో వార్డు పరిధిలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ మరియు 20 వార్డు పరిధిలో కౌన్సిలర్ శ్యామలాదేవి ఆధ్వర్యంలో ఇంటింటా సమగ్ర సర్వేలో భాగంగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగ పరచుకునేలా, ఓటర్ జాబితాలో డబల్ ఇంట్రీలు, నకిలీ ఓట్ల గుర్తింపు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, వందేళ్లు పైబడిన వారిని ప్రత్యేక గుర్తింపు, డోర్ నెంబర్లు లేని మరియు ఒకే డోర్ నెంబర్ పై పదుల సంఖ్యలో ఉన్న ఓట్ల వివరాలను సేకరించి మరియు ఏవైనా ఓటర్ అభ్యంతరాలను నమోదు చేసుకుంటూ సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు నరసారెడ్డి, కిరణ్ మరియు ఆయా వార్డు పరిధిలోని ఓటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల మల్లారెడ్డి మృతికి రెడ్యం సోదరుల సంతాపం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** చింత కొమ్మ దిన్నె మండలం, బయనపల్లి గ్రామానికి చెంది ప్రస్తుతం కడప నగరంలోని ఫారెస్ట్ కాలనీ (అలం కృత నగర్ )లో కాపురం ఉండే మా అమ్మ కీ. శే. రెడ్యం సూర్యనారాయణమ్మ చిన్నమ్మ కుమారుడు తుమ్మల మల్లారెడ్డి వారి స్వగృహం లో అనారోగ్యం తో ఆదివారం మృతి చెందారు. ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి. కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డి, తుమ్మల మల్లేశ్వర్ రెడ్డి లు ఆదివారం మల్లారెడ్డి మృతదేహం పై పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



# స్త్రీల ఆత్మగౌరవాన్ని నిలిపి చరిత్రలో నిలచిన వాసవి మాత



## ఘనంగా వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని వాసవి కన్యకా పరమే శ్వరి దేవస్థానంలో వైశ్య కులదేవత శ్రీ వాసవి మాతా ఆత్మార్పణ దినో త్సవం సందర్భంగా ఆదివారం ఆర్య వైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున,గణపతి పూజా పుణ్యావచనం, తదితర విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాసవి మాతా విశేష అలంకారంలో, రాత్రి విశ్వ రూప దర్శనంలో దర్శనమిచ్చారని తెలిపారు. ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో చండీహెూమం నిర్వహించారు. అమ్మవారిశాల ఆవరణ లో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో వాసవి మాతనువదిలారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జీవిత చరిత్ర అహింసను నమ్మినందుకు, మత విశ్వాసాన్ని నిలిపినందుకు , స్త్రీల ఆత్మ గౌరవాన్ని నిలిపినందుకు శాశ్వతంగా చరిత్రలో నిలిచి పోయిందనితెలిపారు.వైశ్యుల కీర్తిని విశ్వవ్యాప్తంగా వ్యాపించినందుకు గాను వాసవి మాతా ఎప్పటికి అజరామరంఅయిందన్నారు.ప్రాపంచిక సుఖాలను విస్మరించిన ఆమె వైశ్యుల మనసులలో ఒక విజేతగా , శాంతికి చిహ్నంగా ఎప్పటికి నిలిచిపో తుందని తెలిపారు.అనంతరం తీర్థ ప్రసాదాలు వినియోగం,అన్నదానకార్యక్రమంనిర్వహిం చారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సభ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో కూలీలుగా మారుతున్న విద్యార్థులు



**పీలేరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో కూలీలుగా మారుతున్న విద్యార్థులు పట్టించుకోని అధికారులు ప్రభుత్వ పాఠశాల లో కానరాణి బాల కార్మిక చట్టం పీలేరు మెయిన్ స్కూల్ లో విద్యార్థుల దగ్గర ఇటు కలు మోపిం చడం, కూలి పనులు చేపిం చడం లాంటి కార్యక్రమాలుజరుగుతున్నఇవి మా మూలే అన్నచందంగావ్యవహరిస్తున్న అధ్యాప కులు,ఉన్నతాధికారులునాడు నేడుపథకం ద్వారాఈ పాఠశాలకు వచ్చిన డబ్బులు ఏమైనట్టుఅనిప్రశ్నించిన సిపిఐ నియోజక వర్గకార్యదర్శిటిఎల్‌వెంకటేష్ ప్రశ్నించారు.

# చంద్రబాబుతోనే మన రాష్ట్ర అభివృద్ధి

## భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి..



జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన పుత్తా..



పుత్తకు గజమాలవేసి, హారతి పట్టిన మహిళలు..

**వల్లూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న ప్రతి ఇంటికి మేలు చేయాలన్న చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు, మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుత్తా, ఆదివారం వల్లూరు మండల పరిధిలోని కట్ట దగ్గర నుంచి దిగువపల్లె వరకు ఏర్పాటుచేసిన టిడిపి శ్రేణుల బైకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన పుత్తా, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో దిగువ పల్లెకు చేరుకున్న పుత్తాకు గజమాలవేసి, మహిళలు మం గళ హారతులు పట్టి, ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఆయన మాట్లాడుతూ తెలుగ ుదేశం పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లారు. మహిళ భద్రత ఆర్థిక స్వాలంబన కోసం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు, కుటుం బంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు, నిరుద్యోగ యువతకు ప్రతి నెల నిరుద్యోగ భృతి 3000 రూపాయలు, రైతే దేశానికి వెన్నెముక అంటూ ప్రతి రైతుకు ఏటాకు 20వేల రూపా యలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. చెప్పిన పథకాలు అందించడం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవు తుందని తెలిపారు, అబద్ధపు హామీలన్నీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, రాష్ట్ర ప్రజలపై దోచుకోవడమే పనిగా ఉన్నారన్నారు, వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరిం చాలని పేర్కొన్నారు, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబునాయుడు రావాలన్నారు, అప్పుడే రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉంటారన్నారు, ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, పుత్త లక్ష్మిరెడ్డి, పుత్త సాయి నరసింహారెడ్డిలు, మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, మండల టీడీపీ కార్యనిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామ చంద్రారెడ్డి, కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు,దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, కడప పార్లమె ంట్ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, రాఘవరెడ్డి, ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దూరి సురేష్, రాజేష్, సుమన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఓబులేష్ యాదవ్, ఇసుకపల్లి టీడీపీనాయకులువెంకట సుబ్బారెడ్డి, వెంకటేశా పురంనరసింహ,రమణారెడ్డి,ఈశ్వర్ రెడ్డి, శివారెడ్డి, బాల గంగిరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దన్న, సుబ్బ రామిరెడ్డి , రఘునాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, సద్దాం హుస్సేన్, రాఘవేంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



దిగువపల్లి ప్రజలతో మాట్లాడుతున్న పుత్తా.